

08 పేజీలు

ఖమ్మం- భద్రాద్రి కొత్తగూడెం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
ఆదివారం 29 అక్టోబర్ 2023 | www.navatelangana.com



కమ్యూనిస్టులే 'కీ'లకం

నియోజక వర్గాల పునర్విభజన పేరుతో కమ్యూనిస్టు పార్టీలకు బలమైన నియోజక వర్గాలను ముక్కలు ముక్కలు చేసినా.. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో కమ్యునిస్టు పార్టీల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. కాగా వైరా నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు బోణి కొట్టలేదు. మధిర నియోజక వర్గానికి ఐదుగురు ఎమ్మెల్యేలను అందించిన కేంద్రం వైరా కావడం విశేషం.

వైరా నియోజక వర్గంలో బోణీ కొట్టని ప్రధాన పార్టీలు

- తొలి ఎమ్మెల్యే కమ్యూనిస్టే

నవతెలంగాణ-వైరా

నియోజక వర్గాల పునర్విభజన పేరుతో కమ్యూనిస్టు పార్టీలకు బలమైన నియోజక వర్గాలను ముక్కలు ముక్కలు చేసినా.. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో కమ్యునిస్టు పార్టీల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రస్తుత వైరా నియోజక వర్గం మూడు నియోజక వర్గాల నుండి విడదీసిన కొత్త నియోజక వర్గం. వైరా మండలం మధిర నియోజక వర్గం నుండి విడదీయ బడింది. కొణిజర్ల మండలం ఖమ్మం, సుజాత నగర్ నియోజక వర్గాల నుండి విడదీయ బడింది. జూలూరుపాడు, ఏన్కూరు మండలాలు కూడా సుజాత నగర్ నియోజక వర్గం నుండి విడదీసినవే. కారేపల్లి మండలం ఇల్లందు నియోజక వర్గం నుండి విడదీశారు. ఈ ముక్కలతో ఏర్పడిన వైరా నియోజక వర్గంలో ఇప్పటికి మూడు సార్లు జరిగిన ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా బానోత్ చంద్రావతి తొలి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బానోత్ మదన్ లాల్ సీపీఎం మద్దతుతో గెలిచారు. 2018 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎల్.రాములునాయక్ గెలిచారు.

ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వైరా నియోజక వర్గంలో ఇప్పటి వరకు బోణీ కొట్ట లేదు. నియోజక వర్గంలో కమ్యూనిస్టుల ప్రభావమే ఎక్కువ. వైరా మండలం సీపీఐ(ఎం) అగ్రనేత బోడేపుడి వెంకటేశ్వరరావు స్వంత మండలం. అనేక ప్రజా ఉద్యమాలకు ఈ మండలం కేంద్రంగా ఉన్నది. అంతేగాక రాజకీయ చైతన్యం కలిగిన మండలంగా వైరా మండలం నిలిచింది. మధిర నియోజక వర్గానికి ఐదుగురు ఎమ్మెల్యేలను అందించిన కేంద్రం. కొండ బోలు వెంకయ్య, బోడేపుడి వెంకటేశ్వరరావు, కొండబాల కోటేశ్వరరావు, బండారు ప్రసాద రావు, మల్లు భట్టి విక్రమార్కలు ఈ మండలం వారే. కొణిజర్ల, జూలూరుపాడు, ఏనుకూరు మండలాలకు కమ్యూనిస్టు ఉద్ధండుడు, సీపీఐ నేత మహ్మద్ రజబ్ అలీ సుదీర్ఘ కాలం తాను జీవించి ఉన్నంత కాలం ప్రాతినిధ్యం వహించారు. కారేపల్లి మండలం ఇల్లందు నియోజక వర్గంలో బాగమై దీర్ఘ కాలం కమ్యూనిస్టు ఎమ్మెల్యేల ప్రాతినిధ్యంలో ఉన్నది. తొలుత ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు నేతల్లో ముఖ్యులు కొండపల్లి లక్ష్మీ నరసింహారావు (కె ఎల్) గుమ్మడి నర్సయ్య ఎంఎల్ పార్టీ, సీపీఐ పార్టీ ఎమ్మెల్యే పూకే అబ్బయ్యల ప్రాతినిధ్యంలో ఉన్నది. వైరా నియోజక వర్గం కమ్యూనిస్టు చైతన్యంతో కూడుకున్నదే. వైరా నియోజక వర్గ

▸ మిగతా 3లో

రాజకీయ ప్రకటనలపై

నిరంతర పర్యవేక్షణ

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్. ప్రియాంక అల
- అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే నోటీస్ జారీ

నవతెలంగాణ-పాల్వంచ

రాజకీయ ప్రకటనలపై ఎం.సి.ఎం.సి కమిటీ నిరంతర పర్యవేక్షణ పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్. ప్రియాంక అల తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎన్నికల ప్రక్రియలో జారీ చేయాల్సిన ప్రీ సర్టిఫికేషన్, పెయిడ్ న్యూస్, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలపై ఎంసిఎంసి, సోషల్ మీడియా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోకల్ ప్రచారానికి అవసరమయ్యే అనుమతులను జిల్లా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి) జారీ చేయాలని అన్నారు. కమిటీ సభ్యులు నిరంతరం వివిధ దినపత్రికలు, టెలివిజన్, సామాజిక మాధ్యమాలు, సిటి కేబుల్ తదితర ప్రచార మాద్యామాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్ ఛానల్ లు, సోషల్ మీడియా, వాట్సప్ ఛానల్, ఈ పేపర్లు ఇతర ప్రసార మాధ్యమాలలో రాజకీయ ప్రకటనలు పరిశీలించాలని, అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ద్వారా నోటీసులు జారీ చేయాలని అన్నారు. సోషల్ మీడియాలో విద్వేష పూరిత ప్రసంగాలు, కుల, మతాలు వంటి రెచ్చ

▸ మిగతా 3లో...

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన

ఎర్రబోయిన నాగేశ్వరరావు మృతి





నవతెలంగాణ-బోనకల్

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన ఎర్రబోయిన నాగేశ్వరరావు పరిస్థితి విషమించి శనివారం మరణించారు. మృతుని కుటుంబ సభ్యులు, సీపీఐ(ఎం) నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో ఈనెల 26న కాంగ్రెస్ సర్పంచ్ ఉమ్మనేని బాబు ఆయన కుమారుడు ఉమ్మనేని రమేష్, కాంగ్రెస్ గుండాలు ఎనిగండ్ల మురళి, బండి శ్రీను, కళ్యాణపు నాగేశ్వరరావు, సాదం కొండలరావు, కొత్తపల్లి వినయ్, ఉమ్మనేని ప్రవీణ్, ఉమ్మనేని బాబు మరి కొంతమంది కలిసి కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అయితే సీపీఐ(ఎం) ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, కార్యకర్తలు ఎర్రబోయిన నాగేశ్వరరావు, షేక్ మదర్‌లు తమ్మారపు లక్ష్మణ్ ఇంటి వద్దకు మంచి నీళ్ల కోసం క్యాన్లతో వచ్చారు. ఎర్రబోయిన నాగేశ్వరరావు మంచినీళ్లు తీసుకొని బయలుదేరుతుండగా అదే సమయంలో ఉమ్మనేని రమేష్, ఉమ్మనేని బాబు, ఎనిగండ్ల మురళి, కొత్తపల్లి వినయ్, సాదం కొండలరావు, కళ్యాణపు నాగేశ్వరరావు, బండి శ్రీను మరికొందరు 'నా కొ...లు దొరికారు రా' అంటూ గొడ్డళ్లు, గడ్డపారలతో ఎర్రబోయిన నాగేశ్వరరావు, కారంగుల చంద్రయ్య, షేక్ మదారులపై విరుచుకుపడ్డారు. ఎర్రబోయిన నాగేశ్వరరావు తలపై ఉమ్మనేని రమేష్ గొడ్డలితో ఒక్కసారిగా బలంగా వేశాడు. మిగతా వారు గడ్డపారలు, కర్రలతో తలపై విచక్షణారహితంగా కొట్టారు. అదేవిధంగా కారంగుల చంద్రయ్య, షేక్ మదారులపై కర్రలతో దాడులకు తెగబడ్డారు. ఈ దాడిలో ఎర్రబోయిన నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. వీరిని సీపీఐ(ఎం) నాయకులు 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఎర్రబోయిన నాగేశ్వరరావు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా తలకు శస్త్ర చికిత్స చేశారు. పరిస్థితి విషమించి శనివారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య ఉషారాణి, కుమారుడు సురేందర్, కుమార్తె రమ్య ఉన్నారు. మృతదేహాన్ని ఒక్కసారిగా చూసిన తల్లి కళావతి తండ్రి కృష్ణ బోరున విలపించారు. వారి రోదన చూసిన వారందరు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరై నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడారు.

అరాచక వాది బాబు, రమేష్ లకు తగిన గుణపాఠం చెప్తాం : నున్నా నాగేశ్వరరావు

మూర్ఖుడు, అరాచక వాదులు ఉమ్మనేని బాబు అతని కొడుకు రమేష్ లకు ప్రజల దగిన గుణపాఠం చెబుతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. గ్రామంలోఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడుతూ.. తండ్రి కొడుకుల

▸ మిగతా 3లో...

దమ్ముంటే పాలేరులో పోటీ చేయ్

- కేసీఆర్ కు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి సవాల్
- రాష్ట్రంలో 80 పైగా సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది
- కెసిఆర్ పార్టీలో నేను అనుభవించిన పదవులు ఏమీ లేవు
- ప్రజాస్వామ్యం అనే పదం వాడే అర్హత కూడా కేసీఆర్ కు లేదు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

దమ్ముంటే కేసీఆర్ పాలేరులో తనపై పోటీ చేయాలని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో 80 కి పైగా సీట్లు సాధించి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ పార్టీలో నేను అనుభవించిన పదవులు ఏమీ లేవని తెలిపారు. ప్రజాస్వామ్యం అనే పదం వాడే అర్హత కూడా కేసీఆర్ కు లేదన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెరువులో నిర్వహించిన సభలో కెసిఆర్ తనపై చేసిన వ్యాఖ్యలకు పొంగులేటి శనివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌంటర్ ఇచ్చారు. రెండవ విడత బస్ యాత్ర తాండూరు లో డీకే శివకుమార్ ఆధ్వర్యంలో ప్రారంభం కానుందని, పలు నియోజకవర్గాల్లో కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకత, అవసరం, ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టిందో చెప్పబోతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో ఫలితాలుంటాయన్నారు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి పాలేరులో అవాకులు చెవాకులు పేలారని తెలిపారు. వాటికి తుమ్మల గారు గట్టిగానే కౌంటర్ ఇచ్చారన్నారు నా పేరు ప్రస్తావించలేదు కానీ నన్ను ఉద్దేశించి మాట్లాడారు అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా డబ్బు మదం అనే పదాలు వాడారన్నారు. అసలు ప్రజాస్వామ్యం అంటే అర్థం కేసీఆర్ గారికి తెలుసా..? అని ప్రశ్నించారు. నిన్న నీ పక్కన కూర్చున్న వాళ్ళు ఏ పార్టీలో గెలిచారో మీకు తెలిసే మాట్లాడారా.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది నువ్వు కదా? అన్నారు. కాంగ్రెస్ లో గెలిచిన వారిని నువ్వు చేర్చుకున్నావ్.. అని తెలిపారు. వాళ్ళని నువ్వు కొనుక్కుని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతావా..? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అనే పదం వాడే అర్హత నీకు ఉందా? కేసీఆర్ అని ప్రశ్నించారు. సారీ కేసీఆర్ గారు కిందా మీద నరిసి కూడా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడవుతున్నావా? అన్నారు. డబ్బు, అధికారం అనే మదం తో మాట్లాడేది నువ్వు అని కేసీఆర్ ను ఉద్దేశించి మాట్లాడారు. నాలుగు కాంట్రాక్టులు, పైరవీలు చేసి మేము డబ్బు సమపాదించామా..? తడిబట్టలతో వస్తా మీరు వచ్చి ప్రమాణం చేస్తారా? అని ప్రశ్నించారు. భగవంతుడు శిక్ష మీకు వేస్తాడో నాకు వేస్తాడో చూద్దాం..అన్నారు. హుజురాబాద్ లో ఈటెల ను ఓడించడానికి మీరు మొదలుపెట్టిన పథకమే దళితబంధు అన్నారు. కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు మీ చెంప చెల్లుమనిపించారనే విషయం మరిచావా? అన్నారు. మీరు ఎన్నికల్లో

▸ మిగతా

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ మాజీ సర్పంచ్

నవతెలంగాణ - ఖమ్మం

కూసుమంచి మండలం కోక్యాతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ పాండ్య నాయక్‌తో పాటు మరికొంతమంది ఆ పార్టీకి రాజీనామా చేశారు. వీరందరూ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

పాలేరు టికెట్ వలస పక్షులకు ఇవ్వడం బాధాకరం

నవతెలంగాణ -కూసుమంచి

పార్టీని కష్టకాలంలో ఆదుకున్నానని, తనకు కాకుండా పాలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ పార్టీలు మారి వచ్చిన వలస పక్షులకు ఇవ్వటం చాలా బాధాకరమని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని పాలేరు గ్రామంలో గల బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తన అనుచరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ...అయినా పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పని చేస్తానని తెలిపారు.

దమ్ముంటే పాలేరులో పోటీ చేయ్

మొదటి పేజీ తరువాయి

ఖర్చు పెట్టేది మీ అయ్యా, తాతా ఆస్తికాదు... జనం సొమ్మే కదా..! సత్తుపల్లి, పాలేరు, హుజురాబాద్ లోనే దళితులు ఉన్నారా..? అన్నారు. మిగతా నియోజకవర్గాల్లో దళితులు లేరా...? అని ప్రశ్నించారు.

ఒక్కో నియోజకవర్గానికి 100 దళిత బంధు యూనిట్లేనా....ఇదేనా మీ చిత్తశుద్ధి అన్నారు. మేము గ్యాస్ 500 అంటే మీరు 400 అన్నారు. మా ఆరు గ్యారంటీలను మీరు కాపీ కొట్టలేదా? అన్నారు. నేను డబ్బు సంపాదించా....వ్యవసాయం, కాంట్రాక్టర్లు చేసి సంపాదించా..అఫిడవిట్ లో చూపిస్తున్న నా ఆస్తులన్నీ....నువ్వు చూపించగలవా నీ ఆస్తి అని నిలదీశారు. మీ అయ్య కోటీశ్వరుడా....మరెలా వచ్చాయి ఇన్ని కోట్లు నీకు...ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కోట్లు సంపాదించావ్..అన్నారు. దేశంలో నీలాంటి పనికిరాని ముఖ్యమంత్రి లేడన్నారు. మేడిగడ్డ మేడిపండు చందంగా ఉందన్నారు . కేసీఆర్ కు ఏటీఎం కార్డు కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. మీ పతనానికి చివరి మెట్టు మేడిగడ్డ అన్నారు. సోనియమ్మ తెలంగాణ ఇచ్చి ఉండకపోతే సాధ్యం అయ్యేది కాదు అని అసెంబ్లీ లో అన్నావు....నీ మాటా మీద నీకే నమ్మకం పోతే ఎలా....? అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధు నవంబర్ 2 లోపు వేయమన్నారు దాన్ని కూడా వక్రీకరించారని తెలిపారు. నీకున్న భాష నైపుణ్యంతో మాటలు మార్చుతున్నావని కేసీఆర్ ను ఉద్దేశించి అన్నారు. చిత్తశుద్ధి ఉంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియమావళి కి కట్టుబడి ఖర్చు పెట్టి గెలవండి చూద్దామన్నారు. ప్రతి నియోజకవర్గానికి టన్నులకొద్దీ డబ్బులు డంపు చేశావని ఆరోపించారు. కేసీఆర్ పార్టీలో పదవులు అనుభవించింది ఏమీ లేదు ..నీ కొడుకు, అల్లుడు,నీ తొత్తులు వందలసార్లు నా దగ్గరకు వస్తే నాతోపాటు నా ఎమ్మెల్యే లను తీసుకొని వచ్చా కానీ ఎందుకు ఓడిపోయామో కూడా విశ్లేషణ కూడా చేయలేని పార్టీ మీదన్నారు. గెలిస్తే నీది, ఓడితే ఆ తప్పు ఇంకొకరిదా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ చెప్తున్న 10 కి 10 కట్టుబడి ఉన్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది చెప్తున్న రాసుకో...ధరణి పోర్టల్, నిన్ను, నీ తొత్తుల్ని తరుముతామన్నారు. ఇంటికే నిన్ను పరిమితం చేస్తామన్నారు. పాలేరులో కందాల ఉపేందర్ రెడ్డి కాదు నువ్వు రా పోటీ చేద్దామని సవాల్ విసిరారు . అపుడు తెలుసుద్ది ఎవడి దమ్ము ఏంటో....! అన్నారు. ఎవరు ఎన్ని డబ్బు సంచులతో వచ్చినా, కుతంత్రాలతో వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీనే... రాష్ట్రం లో 80 నుంచి 82 సీట్లు వస్తున్నాయి....ఇంకా పెరగొచ్చు అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావీద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటిపై ఉప్పొంగిన అభిమానం..!

జిల్లా వ్యాప్తంగా జన్మదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి 58వ జన్మదినోత్సవ వేడుకలను శనివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వందలాది మంది శీనన్న అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి శీనన్నతో కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. 'సప్త స్వరాలు' ప్రత్యేకం ఖమ్మంరూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, శీనన్న అభిమాని తిప్పిరెడ్డి రాజశేఖ రెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై రూపొందింపజేసిన పాటను ఆవిష్కరించారు. అదేవిధంగా సప్త స్వరాల పేరుతో శీనన్న ఔన్నత్యాన్ని అక్షర రూపంలో పొందుపరిచిన జ్ఞాపికను బహూకరించారు.

ఖమ్మంకార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్.ఇమామ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తుంబూరు దయాకర్‌రెడ్డి, తుమ్మల యుగంధర్‌లు కలిసి కేక్ కట్ చేయించి శీనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిల్లికొడు శ్రీనివాస్, గౌస్ పాషా, షేక్. అక్బర్, ఫయాజ్, రంజాన్, రవికుమార్, నవాజ్, చంటి, తాజుద్దీన్, మియాబాయ్, మదారి సైదారావు, షేక్.జానీ మియా, ఒంగోలు రవీంద్ర, పంది తిరుపతిరావు,సల్మాన్, డివిజన్ యూత్ మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు..

పెనుబల్లి : ఆర్యే వంక్షన్‌హాల్‌లో పొంగులేటి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవీన్‌బాబు, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, రాజబోయిన కోటేశ్వరరావు, రాధాకృష్ణ, కేసరి శ్రీనివాసరెడ్డి, వడ్డమూడి కృష్ణయ్య, ఎడ్ల నరసింహారావు పాల్గొన్నారు.

వైరాటౌన్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయభాయి, వైరా



మున్సిపాలిటీ చైర్మెన్ సూతకాని జైపాల్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

ఎర్రుపాలెం : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నరసింహారావు, ప్రతాపరెడ్డి, కడియం శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, శీలం వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పి.సంధ్యారాణి, నారపోగు వెంకట్, గోవింద్ శ్రీనివాసరావు, ఐలూరి కోటిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కామేపల్లి: కామేపల్లి మండలంలో డీసీసీబీ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నరసింహ నాయక్, అజ్మీర పాపియానాయక్, బండి నరసింహారావు, రామ్మూర్తి, మేకల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధిర: పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా శీనన్నను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట రాంబాబు మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్యతో కలిసి కేకు కట్ చేశారు. అనంతరం కె.వి.ఆర్ హాస్పిటల్ నందు రక్తదాన శిబిరంను ప్రారంభించారు.

ఖమ్మంరూరల్ : కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని రెడ్డిపల్లిలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం పొంగులేటి అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తగూడెం సర్పంచ్ భుజంగరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, తల్లంపాడు, చింతపల్లి సర్పంచులు యారసాని శివశంకర్ రెడ్డి, ముత్యం కృష్ణారావు పాల్గొన్నారు.

ముదిగొండ : ముదిగొండ క్యాంపు కార్యాలయంలో పొంగులేటి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట రాంబాబు, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, కమలాపురం ఎంపిటిసి సభ్యులు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, న్యూలక్ష్మీపురం గ్రామసర్పంచ్ వాకదాని కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు : కాటేపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్న తనయుడు హర్ష సాయి చేతుల మీదుగా కేక్ కట్ చేసి అదేవిధంగా అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాస వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మట్టూరు జనార్దన్, సర్పంచ్ మోహన్, పోట్రు సత్యం, దేవరపల్లి వెంకటేశ్వరరావు, చిత్తలూరు నరేష్, కొడమసింహం వంశీ, కప్పల బంధం జిల్లెల్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గోపిరెడ్డి పాల్గొన్నారు.

ఖమ్మం : ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో మువ్వా యువసేనా బాధ్యులు సామినేని కృష్ణ చైతన్య, పునాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలోని సుమారు 100మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మువ్వా యువసేనా సభ్యులు కొప్పుల చంద్రశేఖర్, మద్ది కిశోర్ రెడ్డి, బొజెడ్ల రవికుమార్, నాగండ్ల బాబు భాస్కర్ పాల్గొన్నారు.

- పార్టీ మారినందుకు పువ్వాడకి గవర్నమెంట్ భూములు...ఉపేందర్ రెడ్డికి కాంట్రాక్టులు కట్టబెట్టింది నిజం కాదా?
- బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నా ఓటమిలో కేటీఆర్ పాత్ర

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ ఖమ్మం పర్యటనలో తనపై చేసిన వ్యాఖ్యలపై మాజీమంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు దీటుగా స్పందించారు. 2018 ఎన్నికల్లో పాలేరులో తన ఓటమిలో కేటీఆర్ పాత్ర ఉందన్నారు. తన వ్యాపార భాగస్వామిగా ఉన్న పువ్వాడ అజయ్ కోసం తన ప్రత్యర్థికి డబ్బులు ఇచ్చి తనను ఓడించారని ఆరోపణలు గుప్పించారు. విషయం ఇది కాగా జీళ్ళచెర్వు సభలో తనపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల ఈ వ్యాఖ్యలు చేశారు. పాలేరు ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోతే పార్టీ శ్రేయస్సు కోరి నేను పోటీ చేశానన్న సంగతి మర్చిపోయి కేసీఆర్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్ 2014లో బీఆర్ యస్ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఖమ్మం జిల్లాలో కేసీఆర్ పార్టీకి వచ్చింది కేవలం కొత్తగూడెం సీటు మాత్రమే కదా అది మరిచిపోయారా ..?అని ప్రశ్నించారు ఆ సమయంలో సీఎంగా ఉన్న మీరు స్వయంగా నా దగ్గరకు వచ్చి మూడు గంటలసేపు బ్రతిమాలి నన్ను పార్టీలోకి ఆహ్వానించింది మర్చి పోయారా? అని నిలదీశారు. నేనేమైనా పైరవీల కోసం,పదవుల కోసం మీ పార్టీలో చేరానా ? ఆరోజు పార్టీలో చేరేముందు కూడా పదవుల గురించి నేను మాట్లాడలేదు.. కేవలం భక్తరామదాసు, సీతారామ ప్రాజెక్టుల గురించి పార్టీలో జాయిన్ అవుతున్నానని నేను మీకు చెప్పింది నిజం కాదా ? అన్నారు. కానీ ఈరోజు నిండు సభలో పచ్చి అబద్దాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేను బీఆర్‌యస్ పార్టీలోకి రాకముందు మీ పార్టీకి జెండా పట్టే కార్యకర్త లేడన్నారు. కేవలం నేను పార్టీలో జాయిన్ అయిన తరువాత 280 మంది సర్పంచులు, యంపిటీసీలు, జడ్పీటీసీలు,సొసైటీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీతో సహా వేల మంది కార్యకర్తలు హైదరాబాద్ వచ్చి మీ సమక్షంలోనే పార్టీలో చేరిన సంగతి గుర్తుకు లేదా అని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో పాలేరులో నా ఓటమికి ఓటమికి కారణం ఎవరో మీ అంతరాత్మకు తెలుసు..నీకొడుకు స్నేహితుడు పువ్వాడ అజయ్ ని మంత్రిని చేయడం కోసం, ధనదాహంతో ఆయనతో కలిసి వ్యాపారాలు మొదలు పెట్టింది నిజం కాదా %?%? హైదరాబాద్ బాచుపల్లిలో మమత మెడికల్ కాలేజీ పెట్టుకోవడం కోసం స్వయంగా నీ కొడుకే నా ప్రత్యర్థికి డబ్బులు ఇచ్చి ఓడించింది నిజం కాదా ? ఈ విషయం మీకు తెలిసి కూడా ఏమి చేయలేని అచేతన స్థితిలో ఉంది నిజం కాదా? అని కేసీఆర్ పై తుమ్మల ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలకు నెలరోజుల ముందు టికెట్లు కేటాయించి, నియోజకవర్గాల్లో వారికి వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించింది నీ కొడుకు కాదా ? కేసీఆర్ గారు దీనికి మీ సమాధానం ఏమిటి అని ప్రశ్నించారు. పార్టీలో జరుగుతున్న అణ్యాధోరణులను ఎప్పటికప్పుడు మీకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఇంత జరిగినా పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఎవరిని సంప్రదించకుండా అప్పటికప్పుడు నామ నాగేశ్వరరావు కు యంపి టికెట్ కేటాయిస్తే పార్టీకి కట్టుబడి ఆయన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించింది నిజం కాదా ? ఆతరువాత జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో,రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నేను చేసిన కృషి ఏమిటో మీకు తెలియదా ?అని తుమ్మల ప్రశ్నించారు. ఎన్నో అవకాశవాద మాటలు మాట్లాడిన మీరు స్వయంగా భక్తరామదాసు ప్రాజెక్ట్ ప్రారంభానికి వచ్చినపుడు సభలో "అపర భగీరథున్ని నేను కాదు ఇక్కడ తుమ్మల నాగేశ్వరరావు గారు అపర భగీరథుడు అని నా గురించి మీరు అన్న మాటలు పాలేరు ప్రజలు ఇంకా మర్చిపోలేదు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో పాలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో వుంది అని మీరు నాకు ఇచ్చిన కితాబు ఇంకా పాలేరు ప్రజల గుండెల్లో నిక్షిప్తమై వుంది అనే విషయం మర్చిపోయి మీరు నాపై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు తుమ్మల అన్నారు. "40 సంవత్సరాల మన ఇద్దరి స్నేహం నేనెంటో,నా నిబద్ధత ఏమిటో తెలిసి కూడా నా పార్టీ మార్పు గురించి ఇలాంటి నీతిమాలిన మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నా" అన్నారు. పదవులు, అవసరాల కోసం పార్టీలు మారిన పువ్వాడ అజయ్ కుమార్ కు గవర్నమెంట్ భూములు కట్టబెట్టి, కందాల ఉపేందర్ రెడ్డికి కాంట్రాక్టులు కట్టబెట్టి వాళ్ళను పక్కన పెట్టుకుని పార్టీల మార్పు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఎర్రంపాడును సందర్శించిన మిషన్ భగీరథ అధికారులు



తాగునీటి సమస్యలను పరిష్కరించే మార్గాలు అన్వేషణ

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-చర్ల

గత గురువారం 'శుద్ధ జలానికి ఆదివాసీలు దూరం' అనే శీర్షికన నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించారు. శనివారం ఎర్రంపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న తాగునీటి సమస్యలను పరిష్కరించే మార్గాలను అన్వేషించారు. సౌర శక్తి ద్వారా నీటి సరఫరా పథకాన్ని మరమ్మతులు చేసి త్వరతిగతిన ఆదివాసీలకు తాగునీరు అందిస్తామని వారు తెలిపారు. 2014లో సౌరశక్తి పథకం ద్వారా నీటి సరఫరా చేయటానికి ఏర్పాటు చేసిన ట్యాంకు పగిలిపోవడం గమనించిన భగీరథ ఏఈ వి.రాము నూతన ట్యాంక్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామని నవతెలంగాణకు తెలిపారు. చెన్నాపురం లో కూడా తాగునీటి సమస్య లేకుండా తొందర్లోనే మరమ్మతులు చేపిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీ గ్రామాలలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా సమస్య పరిష్కార మార్గాలను అన్వేషించడానికి వీలవుతుందని ఆయన కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కరించే మార్గం చేపట్టాలని ఆదివాసులు కోరుతున్నారు.

ఓటు హక్కుకు నమోదు చేసుకోండి

- **ఈ నెల 31వ వరకు అవకాశం**
- **కలెక్టర్ ప్రియాంక అలా**

నవతెలంగాణ-పాల్వంచ

నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని చెప్పారు. 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హుడేనని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31లోపు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు మొదలైతే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదని, వచ్చే నెల మొదటి వారంలో అభ్యర్థుల నామినేషన్లు మొదలవుతుండటంతో ఈ నెల 31నే నూతన ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకునేందుకు చివరి తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు చెప్పారు. విద్య, ఉద్యోగ రీత్యా పుట్టిన ఊరుకు దూరంగా ఉంటున్న వ్యక్తులు ఆన్లైన్ విధానంలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘ వెబ్సైట్ www.nvsp.in., voters.eci.gov.in తో పాటు రాష్ట్రానికి సంబంధించిన www..ceotelangana.nic.in వెబ్సైట్ ద్వారా నమోదుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఉచిత డయల్ నంబర్ 1950కు ఫోన్ చేసినా సమాచారం ఇస్తామని, ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో దోషాలు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా ప్రాధాన్యత కలిగినదని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని చెప్పారు.

యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేనీ రమేష్ పై వేటు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్‌ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రకటించారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగేశ్వరరావు సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు. గతంలోనే ఇరువర్గాలను పిలిచి స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారన్నారు. ఉమ్మనేని రమేష్ పై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నామని, కాంగ్రెస్ నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రత పరిరక్షణలో ఎస్సై సాయికుమార్ పూర్తిగా విఫలం అయ్యారని తెలిపారు. మృతికి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన..

మొదటి పేజీ తరువాయి

అరాచకాలపై ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భక్తి ముసుగులో కాంగ్రెస్ గుండాలు నాగేశ్వరావుని హత్య చేశారన్నారు. నాగేశ్వరరావుని హత్య చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వెంటనే నాగేశ్వరావు హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాగేశ్వరరావు పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని కొనియాడారు.

మృతదేహాన్ని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, భూక్య వీరభద్రం, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, యనమదల విక్రం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బండి పద్మ జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, నవీన్ రెడ్డి, మడుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, ఐలు రాష్ట్ర నాయకులు ఏడు నూతల శ్రీనివాసరావు, పీఎన్ఎం రాష్ట్ర నాయకులు దేవేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు ఝాన్సీ, షేక్ మీరా, సాహెబ్ షేక్, జబ్బర్, జెడ్పీటీసీలు అద్దంకి విప్లవ కుమార్, బానోతు కొండ, మాజీ ఎంపీపీలు తుళ్ళూరు రమేష్, చిటుమోదు నాగేశ్వరరావు, కొమ్ము శ్రీనివాసరావు, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, గోవిందాపురం ఎల్ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, సీపీఐ(ఎం) నాయకులు కళ్యాణపు శ్రీనివాసరావు, వల్లం కొండ సురేష్, కళ్యాణపు బుచ్చియ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుంచి సిపిఎం శాఖా కార్యదర్శులు ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల బాధ్యులు నివాళిఅర్పించారు.

భారీగా అంతిమయాత్ర

ఎర్రబోయిన నాగేశ్వరావు అంతిమయాత్ర భారీ ఎత్తున జరిగింది. ఈ అంతిమయాత్రకు రాష్ట్ర జిల్లా నాయకులతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ అంతిమయాత్ర సుమారు నాలుగు గంటలపాటు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. పార్టీ శ్రేణులు ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి అంతిమయాత్రలో కవాతు నిర్వహిస్తూ పాల్గొన్నారు.



గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తు

ఎర్రబోయిన నాగేశ్వరావు అంత్యక్రియల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైరా ఏసీపీ మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖమ్మం అడిషనల్ లా అండ్ ఆర్డర డీసీపీ కేఆర్ కే ప్రసాద్, ఏసీపీలు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్, ప్రసన్నకుమార్, రవి, వెంకటనారాయణ, నరసయ్య, సిఐలు జానోట్ వసంత కుమార్, సాగర్, స్వామి, రాజు, ఆరుగురు ఎస్సైలు, ఆర్ఐ సురేష్ మరో 100 మంది సిబ్బందితో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



నిరుపేద
కుటుంబం - సీపీఐ(ఎం) అంటే ప్రాణం

నిరుపేద కుటుంబం అయినా సీపీఐ(ఎం) అంటే ప్రాణం. పార్టీ కోసం ఏ త్యాగం చేయడానికి అయినా వెనుకాడని క్రమశిక్షణ కలిగిన మంచి కార్యకర్త కుటుంబ వారసత్వంతో సీపీఐ(ఎం)లో ఓ మంచి కార్యకర్తగా ఎదుగుతున్నాడు. కుటుంబ పోషణ కోసం మేకలను కాసుకుంటున్నాడు. నాగేశ్వరరావుకి భార్య ఉషారాణి, కుమారుడు సురేందర్, కుమార్తె రమ్య ఉన్నారు. కుమారుడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా కుమార్తె ప్రథమ సంవత్సరం బోనకల్ జూనియర్ కాలేజీలో చదువుతోంది.

కమ్యూనిస్టులే 'కీ'లకం

మొదటి పేజీ తరువాయి

తొలి ఎమ్మెల్యే కూడా కమ్యూనిస్టే కావడం గమనార్హం. ప్రస్తుత ధన రాజకీయాలలో సహితం 2018 ఎన్నికలలో టీడీపీ, కాంగ్రెస్ మద్దతు తో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బానోత్ విజయా బాయి, సుమారు 43 వేల ఓట్లు, సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రమ్‌కు 11,500 ఓట్లు వచ్చినవి. ఇటీవల కొందరు వైరా నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీలకు ఓటింగ్ శాతం లేదని, కనుక టిక్కెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలని వాట్సాప్ వేదికగా కోరుతున్నారు. ఎవరికీ బలం ఉన్నదీ, లేనిదీ పక్కన బెట్టి పార్టీల అధిష్టానం చేసిన నిర్ణయాలను పాటించి పొత్తు ధర్మానికి కట్టు బడి పనిచేస్తే అధికార పార్టీ అభ్యర్థిని ఓడించటం చాలా తేలికని రాజకీయ పండితులు చెబుతున్నారు.

రాజకీయ ప్రకటనలపై..

మొదటి పేజీ తరువాయి

గొట్టే పోస్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని సోషల్ మీడియా టీమ్‌కు సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించేలా ప్రకటనలు, పోస్ట్ ల పై రిటర్నింగ్ అధికారుల ద్వారా నోటీస్ జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు రావాలని, సరైన సమాచారాన్ని ప్రజలకు తెలియాచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి కన్వీనర్ డిపిఆర్వో శ్రీనివాస్, ఆకాశవాణి ప్రోగ్రాం అధికారి శ్రీనివాసన్, కమిటీ సభ్యులు జునుమాల రమేష్, ఈడీఎం విజయ సారథి, జిల్లా సమాచారన విజ్ఞాన అధికారి ఎస్. సుశీల్ కుమార్, ఎస్పి పిఆర్వో డి. శ్రీనివాస్, పోలీస్ ఐటి పరిశీలకులు నరేన్ తదితరులు పాల్గొన్నారు.

అరాచకాలు, దాడులకు, అక్రమాలకు కేరాఫ్‌గా రౌడీ రమేష్

- **ఎర్రబోయిన నాగేశ్వరరావు హత్యలో ప్రధాన నిందితుడు ఉమ్మనేని రమేష్ : సీపీఐ(ఎం)**

నవతెలంగాణ-బోనకల్

అరాచకాలకు, దాడులకు, అక్రమాలకు, అవినీతికి కేరాఫ్‌గా ఉమ్మనేని రమేష్ తయారయ్యాడని సీపీఐ(ఎం) నాయకులు కళ్యాణపు బుచ్చయ్య, పొన్నం రాంబాబు, మాదినేని వీరభద్రరావు, కళ్యాణపు బుచ్చయ్య ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య తెలిపారు. శనివారం ఎర్రబోయిన నాగేశ్వరావు హత్యలో ప్రధాన నిందితుడైన ఉమ్మనేని రమేష్ గురంచి వివరాలను సీపీఐ(ఎం) నాయకులు విలేకరులకు వివరించారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మనేని రమేష్ సర్పంచ్ ఉమ్మనేని బాబు కుమారుడు. గ్రామంలో అరాచకాలు సష్టించటం, ఎవరిని పడితే వాళ్ళని భయభ్రాంతులకు గురి చేయటం, ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ ఇసుక మాఫియా డాన్‌గా మారిపోయాడు. వైరా సబ్ డివిజన్ పరిధిలో మహిళల మెడలో నుంచి గొలుసులు లాక్కెల్లాడని ఆరోపించారు. ఈ విషయం పత్రికల్లో కూడా వచ్చిందన్నారు. గ్రామపంచాయతీలో తీర్మానం లేకుండా అక్రమంగా మద్యం షాపు ప్రారంభించారు. గ్రామపంచాయతీలో అనేక అక్రమాలకు పాల్పడ్డాడని తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే మందుల షాపును దౌర్జన్యంగా మూసి వేయించాడని చెప్పారు. చింతకాని పోలీస్ స్టేషన్‌లో 2022 మే 20న ఉమ్మినేని రమేష్ పై క్రైమ్ నెంబర్ 47/21, మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2022లో మధిర క్రైమ్ నెంబర్ 32 /2022 కేసులు నమోదు అయ్యాయన తెలిపారు. ప్రొద్దుటూరు దగ్గర అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆపినందుకు వారిపై తాగుడు బ్యాచ్‌తో తిరగబడితే నాన్ బెయిలబుల్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. అంతేకాకుండా అక్రమ వ్యాపారం చేస్తున్నారని సమాచారం మేరకు చింతకాని పోలీసులు వెళ్ళగా వారిపై తిరగబడి తాగిన మైకంలో చిందులు వేస్తే చింతకాని పోలీసులు 379 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు వివరించారు.

10 జులై 2023న ఉమ్మనేని రమేష్, గోవిందపురం ఎల్ గ్రామంలో అక్రమంగా మట్టి తోలకాలు చేస్తుండగా స్థానికులు సమాచారం మేరకు బోనకల్ ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లారు. ఆ సమయంలో ఉమ్మినేని రమేష్ పోలీసులపై తిరగబడ్డారు. 10 జూలై 2023న ఉమ్మినేని రమేష్‌పై బోనకల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్టు తెలిపారు. గాయత్రి మెడికల్ షాప్ పై దౌర్జన్యంగా మూసి వేయకపోతే నీ అంత చూస్తామని బెదిరించి మూసి వేయించాడని పేర్కొన్నారు. అక్రమంగా ఆవులను అర్ధరాత్రి ఎస్సీ కాలనీలో ప్రస్తుతం సర్పంచ్ రమేష్ తండ్రి ఉమ్మినేని బాబు దొంగతనంగా వాటిని తోలుకపోయి వైరా సంతలో అమ్ముతుండగా బాధిత రైతే పట్టుకున్నట్టు తెలిపారు. వైరా సంతలో ఆవులు అమ్ముతుండగా పొన్నం రామచందర్రావు, తాత వెంకయ్య వైరా సంతలో ఆవులు కొనేందుకు వెళ్లగా ఉమ్మనేని బాబు ఆవులను అమ్ముతుండగా పొన్నం రామచంద్రరావు, తాత వెంకయ్య గోవిందపురం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ ఆవులని గుర్తించి వారికి సమాచారం అందించడంతో వారు సంతకు వెళ్లేసరికి వారు వస్తున్న విషయం తెలుసుకుని ఉమ్మినేని బాబు అక్కడ నుంచి పారిపోయాడని తెలిపారు. సెల్ ఫోన్ల దొంగతనం కేసులో ఖమ్మం రూరల్ పోలీస స్టేషన్‌లో ఉమ్మనేని రమేష్ పై కేసు నమోదు అయిందని తెలిపారు. వాజేడు గ్రామపంచాయతీ పరిధిలో పడమటి తండాలో కొర్ని శ్రీను అనే వ్యక్తి ఇంట్లో చొరబడి ఉమ్మనేని రమేష్ సెల్ ఫోన్ల దొంగతనానికి పాల్పడ్డారని చెప్పారు. సెల్ ఫోన్ దొంగతనాలు వాటిని అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో తాగుడు, జలసాలు చేస్తూ గ్రామంలో అరాచకాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. కళ్యాణపు వెంకటి ఇంటి తలుపులు పగలకొట్టాడని తెలిపారు. పెంట్యాల మల్లయ్య భార్యను మహిళ అనే జ్ఞానం లేకుండా రమేష్ తండ్రి బాబు చెప్పుతో కొట్టాడని తెలిపారు. ఎస్సీ స్మశాన వాటికలో నుండి అక్రమంగా దారులు తీసిన చరిత్ర గ్రామకంఠ భూములను కలుపుకున్న చరిత్ర వారికి ఉందని తెలిపారు. రమేష్ ఇంటి దగ్గర ఎవరో కారు పార్కింగ్ చేసుకుంటే సహించలేక రమేష్ కారు అద్దాలను పగలగొట్టాడని తెలిపారు. రమేష్ ఎస్సీ కాలనీలో అర్ధరాత్రి 12 గంటల సమయంలో వెళితే కాలనీవాసులు రమేష్‌ని తరిమికొట్టారని తెలిపారు. ఉమ్మనేని రమేష్, ఉమ్మినేని బాబు గ్రామపంచాయతీలో చేసిన అవినీతి, గ్రామంలో చేసిన చేస్తున్న అరాచక, అవినీతి, అక్రమాలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వస్తే నిరూపిస్తామని సీపీఐ(ఎం) నాయకులు సవాల్ విసిరారు. తండ్రి కొడుకులు గ్రామంలో రౌడీల లాగా ప్రవర్తిస్తున్నారని, వీరి వలన గ్రామ ప్రజలు నిత్యం భయాందోళనతోనే జీవనం సాగిస్తున్నారని తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ

కార్మిక సమస్యలు మీకు పట్టవా..

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్
- కార్మిక సత్తా చాటండి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు

నవతెలంగాణ-పెనుబల్లి

దేశ జీడీపీ వృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న కార్మికవర్గ సమస్యలు మీకు పట్టవా అని, ఎన్నికల పోటీలో మానిఫెస్టోలు విడుదల చేసిన రాజకీయ పార్టీలను సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్ ప్రశ్నిం చారు. శనివారం పెనుబల్లి మండల పరిధిలోని వీఎం.బంజరలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీఐటీయూ సత్తుపల్లి నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలని, చీకటి ఒప్పందాలు చేసుకొని దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్మిక శ్రేయస్సుకు కృషి చేసే వారికే ఉద్యోగులు, కార్మికులు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో కార్మికవర్గానికి ద్రోహం చేసిన వారికి కార్మిక సత్తా ఏమిటో చూపించాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపేందర్, జిల్లా కమిటి సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావులు ప్రసంగించారు. ఈ సమావేశంలో



సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు మస్తాన్,తాండ్ర రాజేశ్వరరావు, ప్రతాప్, చీపి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, లలిత, నాగేంద్ర, రామేశ్వరి, నాగలక్ష్మి, పుష్ప, పద్మ, నాగమణి, తుంగా శేషయ్య సాధు శరత్ బాబు, రాణీ రుద్రమదేవి, సాయి, నాగేశ్వరరావు, మీసాల వెంకటరావు, బెజవాడ లక్ష్మీ నారాయణ, మట్టపర్తి, సత్యానారయణ, వరలక్ష్మి, జిలానీ, మాధవరావు, జమాలుద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత గాయం తిరుపతిరావు, ఎస్ఎఫ్ఐ నేత బెజవాడ సాయిశేషు, చలమాల నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది

- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-ఖమ్మం



ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ భవిష్యత్తును మార్చేస్తుందని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని శాఖల ఉద్యోగులకు ఓటు హక్కు, సి విజిల్ యాప్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నది, సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఓటర్లు ప్రతిఒక్కరు తమ ఓటు గురించి అవగాహన కల్గివుండాలని తెలిపారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు ప్రతిఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. సి విజిల్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు దృష్టికి వస్తే, వెంటనే సి విజిల్ యాప్ ద్వారా సమాచారం అందించాలని చెప్పారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచవచ్చని పేర్కొన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికతతో ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి జిల్లా ఉపాధి కల్పన అధికారి కే. శ్రీరామ్, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అఫ్జల్ హసన్, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రత్యర్థి పాత వెస్పా మోడల్.. నేను స్పోర్ట్స్ బైక్ లాంటి వాడిని

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

రానున్న ఎన్నికల్లో మన ప్రత్యర్థి పాత వెస్పా మోడల్ లాంటి వాడు.. నేను స్పోర్ట్స్ బైక్ లాంటి వాడిని, మీకు పాత మోడల్ వేస్పా కావాలా.. కొత్త మోడల్ స్పోర్ట్స్ బైక్ కావాలా అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో యువజన జిల్లా నాయకుడు గాదె అనిల్‌కుమార్ అధ్వర్యంలో యువజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యర్థి బండి వంచి కిక్ కొట్టాలని, అయిన స్టార్ట్ కాదు, నేను సెల్ఫ్ స్టార్ట్ లాంటి వాడిని, నేను మీ చేతిలో బటన్ లాంటి వాడిని నొక్కితే వెంటనే మీకు కావాల్సిన అభివృద్ధి చేస్తాని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి మధ్యలో ఉన్నవాడే నాయకుడు అని, మున్నేరు వరదల సమయంలో నువ్వెక్కడ ఉన్నావ్, నేను అర్ధరాత్రి వరకు



ఎన్డీఆర్ఎఫ్ బందంతో వరదల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడిన నా ప్రజలను నేను కాపాడుకున్న అని తెలిపారు. కారు గుర్తు మన గుర్తు.. ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకుని వెళ్లి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భిరెడ్డి నాగచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తా రవి, కార్పొరేటర్ నాగండ్ల కోటి, యర్రంశెట్టి రవి, గొర్రె శ్రీను, సత్యవర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు విజయ్ రెడ్డి, వలి, జాని, కాంపాటి రవి తదితరులు పాల్గొన్నారు.



తానా ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయం

నవతెలంగాణ-మధిర

తానా ఫౌండేషన్ సేవలు అనిర్వచనీయమని ఎంఈఓ వై.ప్రభాకర్ అన్నారు. శనివారం మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల అవసరార్థం తానా ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని సామినేని ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని రవి, నాగేశ్వరరావులతో కలిసి ఆయన ప్రారంభిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ నిర్వాహకులు యార్లగడ్డ శశాంక్, అంకం ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయండి

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-కామేపల్లి



నవంబరు ఒకటవ తేదీన ఇల్లందులో నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. కామేపల్లి మండల పరిధిలోని కొత్త లింగాల ఎక్స్ రోడ్లో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలించి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఆంతోటి అచ్చయ్య, భాస్కర్ నాయక్, రాయల వెంకన్న, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు : నవంబర్ 1న కల్లూరులో నిర్వహించే సీఎం బహిరంగ సభను జయప్రదం చేయటానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని చిన్న కోరుకోండి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ నామా రాధమ్మ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మార్తమ్మ తోట కనకారావురెడ్డి, తిరుపతిరావురెడ్డి, కృష్ణారావు, షేక్ ఖాదర్, నరసింహారావు, మైసయ్య సుదర్శన్ కళ్యాణపు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన తాత మధు, సండ్ర

నవతెలంగాణ-కల్లూరు



కల్లూరులో నవంబర్ ఒకటోన నిర్వహించే కేసీఆర్ ఆశీర్వద బహిరంగ సభ స్థలంని శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరిశీలించి పలు సూచనలు చేశారు. బహిరంగ సభలో స్థలంలో స్టేజి ఏర్పాటు హెలీ ఫ్యాడ్ ఏర్పాటు సభకు హాజరై ప్రజలు కూర్చుని స్థలం పరిశీలించి స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కల్లూరు మండల అధ్యక్షులు పాలెపు రామారావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్.కిరణ్ కుమార్, మండల ఎస్సీ సెల్ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో 100 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మంలోని 4, 5వ డివిజన్‌లోని డివిజన్ కార్పొరేటర్ పల్లె బోయిన చంద్రం, ఏలూరు శ్రీనివాస్‌రావు, హను మంతరావు, రమేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కోటయ్య, చల్ల అంజన్న, లీలా, సజన, నాగరాజు, జయమ్మ, బంధు వెంకన్న, ఉదయ్, వీరబాబు, దేవేందర్, లోకేష్, నాగయ్య, మహేష్, టి. రాజేష్, జయమ్మ కంచర్ల శ్రీనివాస్‌తో పాటు సుమారు 100 కుటుంబాలు వివిధ పార్టీల నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు జావిద్, సాదు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, కొప్పెర ఉపేంద్ర, యలాగుంట స్వామి, చావా నారాయణరావు, జంగం భాస్కర్, పోట్ల వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై జీవు జాతా

- ప్రారంభించిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్

నవతెలంగాణ-వేంసూరు

కార్మికులు ఉద్యోగులు తదితర సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన జీవుజాతను శనివారం మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై



ప్రస్తావించకపోవడం విచారకరమని, ఆ పార్టీలకు కార్మిక వర్గం సత్తా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగ శేషయ్య, రాణి, రుద్రమదేవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీ పథకాలపై కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం చిరుమర్రి గ్రామంలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆరు గ్యారెంటీల పథకాలపై ప్రజలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని శంబయ్య, మండేపూడి ఆనందరావు, చావగాని వెంకటనాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వివాద మెసేజ్ లు పెడితే అడ్మిన్‌దే బాధ్యత : ఎస్సై రఘు

నవతెలంగాణ-కల్లూరు

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాట్సాప్ గ్రూప్‌లో వివాద స్పద మెసేజ్‌లు పెట్టినా..వ్యక్తిగత దూషణకు దిగినా గ్రూప్ అడ్మిన్‌దే భాధ్యతని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై పీ. రఘు హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాట్సాప్ గ్రూపులో అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

నల్లపాటి మాధవరావుకు పరామర్శ

నవతెలంగాణ-కామేపల్లి

ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ ప్రచారంలో నల్లపాటి మాధవరావుని కొంతమంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొట్టారు. ఆ విషయాన్ని శనివారం డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ తెలుసుకుని మాధవరావుని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

సీఎం సభ జయప్రదం చేయాలని ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



నవంబర్ 1వ తేదీన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదం సభను జయప్రదం చేయాలంటూ సర్పంచులు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన మేనిఫెస్టో కరపత్రాలు పంచుతూ గడపగడపకు తిరుగుతూ కేసీఆర్ సభ విజయవంతం చేయాలని, సండ్ర వెంకట వీరయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి సహకారంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఎర్ర బోయినపల్లి గ్రామంలో సర్పంచ్ సింగ్ సాల పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. చంద్రుపట్ల, ఎర్ర బోయినపల్లి పోచవరం, వెంకటాపురం, చిన్న కోరుకొండి పెద్ద కోరుకొండి, చెన్నూరు, కల్లూరు, కొర్ల గూడెం, పేరువంచ, లింగాల, లోకావరం, ముచ్చవరం, యజ్ఞ నారాయణపురం, తదితర గ్రామాల్లో సర్పంచ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నా వెంటే ప్రజలు

ఓటు అడిగే హక్కు నాకే ఉంది

- గూడెంలో ఎక్కడ చూసినా నేను చేసిన అభివృద్ధే
- దాహార్తిని తీర్చేందుకు గోదావరి నీళ్లు
- పట్టాలిచ్చాను... ఇండ్ల స్థలాలు పంచాను
- మాత శిశు ఆస్పత్రి ... మెడికల్ కళాశాలను కట్టించాను
- 80 శాతం సర్వేలు నాకే అనుకూలం
- గెలిచాక ఛాలెంజ్‌గా అభివృద్ధి చేస్తా
- నవతెలంగాణ ఇంటర్వ్యూలో కొత్తగూడెం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా

నవతెలంగాణ-పాల్వంచ



నియోజకవర్గ ప్రజల సమస్యలు తనకే తెలుసని, తాను తొలిసారి ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వచ్చానని, ఈ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు ఏ పార్టీకి లేదని, తను ఒక్కడికే ఆ హక్కు ఉందని, ఈ గడ్డ నా అడ్డా అని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వనమా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీఎం కేసీఆర్ మళ్ళీ వనమాకే శాసనసభ టికెట్ ఇచ్చిన సందర్భంగా శనివారం ఆయన స్వగృహంలో నవతెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ గల్లీలో చూసిన తాను వేసిన శిలాఫలకాలు, అభివృద్ధి కనిపిస్తుందన్నారు. వార్డు మెంబర్, సర్పంచ్, మున్సిపల్ చైర్మెన్‌గా పనిచేసిన కాలంలోనూ సైతం వృద్ధి లక్ష్యంగా పని చేశాను అన్నారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన పొంగుతున్న వాగులు వంకలు, రోడ్లు, డ్రైన్లు, పక్క గృహాలు లేక, మంచినీటి సౌకర్యం లేక ప్రజలు ఎంతగానో ఇబ్బందులు గురయ్యేవారని అన్నారు. గ్రామాల చుట్టూ ఉన్న వాగులు పొంగితే రాకపోకలు లేక తిండి తిప్పలు లేక ప్రజలు నరకయాతన గురయ్యేవారని ఆ ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామానికి బ్రిడ్జిలను నిర్మించానన్నారు. గ్రామాలలో రోడ్లు వేయడంతో పాటు డ్రైలను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దానన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కిన్నెరసాని జలాలను పట్టణాలతో పాటు గ్రామాలకు తీసుకువచ్చానని, ప్రతి గ్రామంలో బోర్లను వేసి ఓవర్ హెడ్ ట్యాంకులను కట్టించి నీటి వసతిని కల్పించానన్నారు. ఇక్కడ నీటి ఎద్దడి అనే మాట వినపడకుండా చేశాను అన్నారు. పక్క ఇండ్లు కట్టించానని, గ్రామ గ్రామన విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అనేక సమస్యల పరిష్కరించిన ఘనత తనకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని వర్గంలోని రామవరం శివారు ప్రాంతంలో మాత శిశుఆసుపత్రిని కట్టించి ఉచిత వైద్యాన్ని అందిస్తున్న ఘనత తనతోపాటు బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కోట్ల రూపాయలు చెల్లించి వైద్య విద్యను అభ్యసించ లేక అనేకమంది విద్యార్థులు విద్యకు దూరమయ్యేవారని మరి సౌకర్యార్థం మెడికల్ కళాశాలను సైతం నిర్మింపజేసి తక్కువ ఖర్చుతో వైద్య విద్యను నేర్చుకునేందుకు కృషి చేశానన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు పాల్వంచ మున్సిపాలిటీ, పాల్వంచ మండలం, కొత్తగూడెం మండలాల్లో అనేక మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇండ్ల పట్టాలను సైతం ఇప్పించడం జరిగిందన్నారు. రుద్రంపూర్‌లోని భూ నిర్వాసితులకు సైతం పట్టాలు ఇప్పించిన ఘనత తనదేనన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూశాను అన్నారు. వేల కోట్ల నిధులను తీసుకువచ్చి పాల్వంచ కొత్తగూడెంలను హైదరాబాద్ సికింద్రాబాద్‌లా తీర్చిదిద్దానన్నారు.

ఈ ఎన్నికల్లో గెలిచిన వెంటనే గోదావరి జలాలను తీసుకువచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అనేక విధాలుగా కృషి చేస్తున్నానని అన్నారు. 80 శాతం సర్వేలు తనకే అనుకూలంగా ఉన్నాయని, ప్రజలు సైతం తనవైపే ఉన్నారని గెలుపు ఖాయమని అన్నారు.

ఇది నా జన్మభూమి కర్మభూమి అని తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందన్నారు. ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నారని వారి ఆదరణకు ధన్యుడినని ఎల్లకాలం రుణపడి ఉంటాను అన్నారు. నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సైతం ఎంతగానో ప్రేమ ఉందని తను అడిగిన వెంటనే వేలాది కోట్ల నిధులను మంజూరు చేశారని ఆ నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు వనమా కావాలని కోరుకుంటున్నారని తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రజల ఆశీస్సులతో తిరిగి మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని, గెలిచిన వెంటనే ప్రతి గ్రామానికి తిరిగి పరిష్కారం కాని సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే మరింత చాలెంజిగా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నవంబర్ 5వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



ఖరారు కాని పేట టికెట్..

ఆశల పల్లకిలో ఆశవాహులు

- ఎనిమిది మంది దరఖాస్తు
- ముగ్గురి మధ్య పోటీ
- పట్టుబడుతున్న పొంగులేటి, రేణుక, భట్టిలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

నామినేషన్ల స్వీకరణ గడువు దగ్గర పడుతున్నప్పటికీ అశ్వారావుపేట టికెట్‌ను కాంగ్రెస్ రెండో జాబితాలోనూ ఎవరికి ప్రకటించక పోవడంతో పార్టీ శ్రేణులు మధ్య తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇదే క్రమంలో ఆశావాహులు ఎవరికి వారు తనకు టికెట్ వస్తుందని ఆశలు పల్లకిలో ఊహల కలలు కంటున్నారు. వీరికి తగ్గట్టు గానే తన సూచించిన అభ్యర్థి కే బెర్త్ ఖాయం చేయాలని పొంగులేటి, రేణుక, భట్టి విక్రమార్కలు గట్టిగా పట్టుబడుతున్నారన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నియోజక వర్గం మొదటి నుండి కాంగ్రెస్‌కు కంచుకోటగా నే ఉంటుంది. మొదటి ఎమ్మెల్యే మిత్ర సేన కాంగ్రెస్ అభ్యర్థిగా, రెండో ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా, ప్రస్తుత ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా విజయం సాధించారు. దీంతో ఈ ఈ టికెట్‌కు కాంగ్రెస్ పార్టీ నుండి తాటి వెంకటేశ్వర్లు, సున్నం నాగమణి, జారే ఆదినారాయణ, వగ్గెల పూజ, ధంజు నాయక్, మరో ముగ్గురు కలుపుకుని మొత్తం ఎనిమిది మంది దరఖాస్తు చేసారు. అయితే సున్నం నాగమణి మొదటి నుండి ఇదే పార్టీలో కొనసాగుతూ, పీసీసీ మహిళా విభాగం నాయకురాలుగా, ప్రస్తుతం ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. తాటి వెంకటేశ్వర్లు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, సంవత్సరం ముందే కాంగ్రెస్ చేరారు. జారే ఆదినారాయణ బీఆర్ఎస్ నుండి పొంగులేటి అనుచరుడిగా ఇటీవలే పార్టీలో చేరారు. వీరి ముగ్గురిలో సున్నం నాగమణి తరుపున మల్లు బట్టి విక్రమార్క, తాటి వెంకటేశ్వర్లుకు మద్దతుగా రేణుకా చౌదరి, తుమ్మల నాగేశ్వరరావు, జారే ఆదినారాయణను నేను గెలిపించుకునే పూచీ నాది అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు గట్టి పట్టుబడుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖరారు కాని వైరా, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట టికెట్‌లు ఈ నెల 31న అభ్యర్ధులను ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ సీటు ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధం ఆపి చర్చలు జరపాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపి చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. శనివారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సభ జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని అమాన వీయ చర్య అని, యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమా ండ్ చేశారు. పాలస్తీనీయన్లు వారి సొంత గడ్డపైనే పరాయివారైపోయారని అన్నారు. పాలస్తీనాను ఇజ్రా యెల్ ఆక్రమించుకుంటుందని తెలిపారు. హమస్ దాడిని సాకుగా చేసుకొని గాజాలోని సామాన్య పాలస్తి నీయన్లను చంపేస్తుందని అన్నారు. పాలస్తీనాకు సంఘీభావంగా సీఐటీయూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నదని తెలిపారు. అమెరికా అండతో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధకాండ, అమానుష దాడులను తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ ఈనెల ఏడు నుంచి పాలస్తీనాపై దాడులను ప్రారంభించిందని తెలిపారు. ఈ దాడులను తక్షణమే నిలిపేయాలంటూ ఐక్యరాజ్య సమితి అనేక తీర్మానాలు చేసినప్పటికీ, అమెరికా తన



వీటో అధికారాన్ని ఉపయోగిస్తూ, కుట్రలకు తెగబడిందని విమర్శించారు. వేలాది మంది పాలస్తీనియన్లను హత్య చేసిందని పేర్కొన్నారు. పాఠశాలలు, ఆస్పత్రులపై సైతం దాడులు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి ఆహారం, తాగునీరు అందకుండా చేయడమే కాక ఇతర దేశాలు పాలస్తీనాకు పంపుతున్న సహాయాన్ని కూడా అందకుండా చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే మూడు వేల మంది చిన్నారులతో సహా ఏడు వేల మంది మరణించారని వివరించారు. 10 వేలకు పైగా గాయాలపాలయ్యారని తెలిపారు. లక్షల సంఖ్యలో శరణార్థులుగా మారారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో ఈ యుద్ధాన్ని ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి శివమ్మ అధ్యక్షత వహించగా సీఐటీయూ పట్టణ కో కన్వీనర్ మర్లపాటి రేణుక, పట్టణ నాయకులు జి.లక్ష్మన్, పి.సంతోష్, శివమ్మ, రమాదేవి, పద్మ నాగమణి, ఆదిలక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



మావోయిస్టు పార్టీ దాడులు హేయమైన చర్య

- మావోయిస్టుల దుశ్చర్య వలన ఆవును కోల్పోయిన గిరిజనుడిని పరామర్శించిన ఎస్పీ

నవతెలంగాణ-చర్ల

తెలంగాణ-చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు మీటింగుల పేరుతో బెదిరిస్తూ, వారి వద్ద నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని ఎస్పీ వినీత్.జి తెలిపారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీ నిర్వహించే మీటింగులకు హాజరు కాకపోతే ఆదీవాసిలపై దాడులకు పాల్పడుతూ, వారిని హింసించే చర్యలకు పాల్పడటం అమానుషమని తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీ పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటమే కాకుండా అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదీవాసిలపై కూడా దాడులు చేస్తున్నారని తెలిపారు. రాంపురం-పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిత్యం గిరిజనులు సంచరించే ప్రదేశాలలో ప్రెజర్ మైన్స్‌ను అమర్చడం ద్వారా ఒక గిరిజనుడికి చెందిన గర్భస్థ ఆవు ప్రాణాలను కోల్పోయినట్టు తెలిపారు. నష్టపోయిన గిరిజనుడిని ఎస్పీ స్వయంగా పరామర్శించారు.

కొమరం భీమ్ స్ఫూర్తితో క్రీడా పోటీలు

నవతెలంగాణ-భద్రాచలం



ఆదివాసీ హక్కుల జోలికొస్తే ఊరుకోమని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. శనివారం భద్రాచలం సున్నం రాజయ్య నగర్‌లో కొమరం భీమ్ 83వ వర్ధం తిని పురస్క రించుకొని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ యూత్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఆదివాసి యువత చదువులోనే కాకుండా క్రీడ పోటీలల్లో రాణించాలని కోరారు. కొమరం భీమ్ స్ఫూర్తితో గిరిజన హక్కులను, చట్టాలను అమలుపరిచే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సున్నం గంగా, భద్రాచలం టౌన్ అధ్యక్షులు జోగారావు, టౌన్ కార్యదర్శి కుంజా శ్రీను, సీఐటీయూ నాయకులు ఎర్రం శెట్టి రామారావు, లక్ష్మణ్ కాంత్, టీఏజీఎస్ జిల్లా నాయకులు సున్నం ప్రవీణ్, సోయం సుబ్బు, కుంజా విజయ తదితరులు పాల్గొన్నారు.

గూడెం డిపోకు పెరిగిన ఆదాయం

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం ఆర్టీసీ డిపోకు పండుగల సందర్భంగా ఆదాయం పెరిగినట్లు డిపో మేనేజర్ బి.వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. దసరాకు కొత్తగూడెం డిపోకు ఆదాయం రూ.14,14,859లు పెరిగినట్లు చెప్పారు. దసరా పండుగను పురస్కరించుకొని కొత్తగూడెం డిపో నకు ఈనెల 13 వ తేదీ నుండి 26 తేదీ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం అదనంగా బస్సులు నడపగా వాటి ఆదాయం రూ.14,14,859లు వచ్చినట్లు తెలిపారు. గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌లో అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేయడం ద్వారానే ఈ ఆదాయం వచ్చిందని అన్నారు. కొత్తగూడెం డిపో ఉద్యోగులందరిని ఈ సందర్భంగా అభినందించారు.

రెండవ విడతలో లేని పేరు

- మూడవ విడత కోసం

ముగ్గురు ఎదురు చూపులు



నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

అశ్వారావుపేట నియేజక వర్గం అంటేనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకత వున్న అసెంబ్లీ స్థానం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా దానికి బిన్నంగా ఫలితం వుంటుంది. అలాంటి అశ్వారావుపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున 8 మంది దరఖాస్తు చేసుకోగా ముచ్చటగా ముగ్గురు మధ్య పోటీ ఉంది. ఒకరు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం నుండి జారే అధినారాయణ, రేణుక వర్గం నుండి తాటి వెంకటేశ్వర్లు, బట్టి విక్రమార్క వర్గం నుండి సున్నం నాగమణి ప్రధానంగా పోటీ పడుతున్నారు. నాకంటే నాకు వస్తుందని ప్రచారాలు చేసుకూంటూ పోతున్నారు. కొందరు మరో అడుగు ముందుకు వేసి శుక్రవారం ప్రకటించే రెండవ లిస్టులో ముగ్గురు అభ్యర్థులు ఎవరి వర్గాల వారు మా అభ్యర్థి పేరు వస్తుందని ఎవరకు వారు బాంబులు, స్వీట్లు తెచ్చుకొని ఇళ్ళల్లో పెట్టుకొని ఎంతో ఎదురు చూసారు. కానీ వారి ఆశలు అన్నీ అవిరి అయి పోయాయి. మూడవ లిస్టులో అయినా ప్రకటిస్థారో లేక నాల్గవ లిస్టు అని సాగదీస్తూ ఎవరో ఒకరు పార్టీ మారిపోయే వరకు వేచి చూస్తారో అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఇంటి ఇంటి ప్రచారం మొదలు పెట్టి ప్రచారంలో దూసుకుపోతూ బతకమ్మ ఆట పాటలతో మహిళలతో పాల్గొని వారికి బహుమతులు ఇస్తూ చేస్తూ ప్రచారం మొదలు పెట్టి రోజులు గడుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో నియోజక వర్గంలో మండలంలో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎది ఏమైనా ఒక అభ్యర్థికి టికెట్ వస్తే మరో అభ్యర్థి రాజకీయ మార్పులు కచ్చితంగా వుంటాయి అని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా మూడవ లిస్టు కోసం కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ఎదురు చూడక తప్పడం లేదని అశ్వారావుపేట నియోజక వర్గంలో సిటుకే ఇంత డిమాండ్ ఉంటే ఓటు ఎంత విలువ ఉంటుందో అని పలువురు సామాన్య ఓటర్లు చర్చించుకుంటున్నారు.



పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయం : ఎస్పీ

నవతెలంగాణ-కొత్తగూడెం

దేశరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని ఎస్పీ డాక్టర్.వినీత్.జి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ ప్రాభించి, మాట్లాడారు. పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సేవ చేయడం గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ మురళి, 1 టౌన్ సిఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆర్ఐ నాగేశ్వరరావు, ఐటి కోర్ ఇంచార్జి సిఐ సతీష్, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు పెన్ కార్డు

- జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు ఏవి రామారావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం మైగ్రేషన్ సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా పర్మినెంట్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ (పెన్) కార్డు అందజేయనున్నట్టు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవి రామారావు తెలిపారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయుడి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రతి నెల మూడో శనివారం జరపాల్సి ఉండగా దసరా సెలవలు వలన శనివారం సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పిల్లలు చదువు కోసం (డిజిటల్ టెలివిజన్) ద్వారా విద్యా భోధన చేయుటకు ప్రభుత్వం ఆదేశించింతని డిజిటల్ విద్యా బోధన కోసం ప్రత్యేకంగా ఒక్కొక్క టీవీ రూ.6 లక్షలు చొప్పున మూడు టీవీలు రూ.18 లక్షలు విలువ గల టీవీలు మన పాఠశాలకు అందించినట్టు తెలిపారు. వచ్చే నెల మూడో శనివారం తప్పక ప్రతి విద్యార్థి తమతమ తల్లిదండ్రులను సమావేశంనకు హాజరు పరచాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, సరిత, గ్రామస్తులు కొత్తూరి, సీతారామారావు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యనారాయణ, రామక్రిష్ణ, శర్మ, కోటేశ్వరీ, రజనీ, సరోజిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడదాం

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణిలో రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడుదామని, దేశానికి ఆదర్శప్రాయంగా నిలుద్దాం రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ ఎన్.వెంకటేశ్వర రావు (జీఎం ఎడ్యుకేషన్) అన్నారు. శనివారం సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాలు (ఈనెల 26వ తేదీ నుండి నవంబర్ 9వ తేదీ వరకు) సింగరేణి వ్యాప్తంగా నిర్వహించు కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం మణుగూరు ఏరియా, ఓసీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో ఫస్ట్ ఏరియా 1లో మణుగూరు ఓసీకి వచ్చిన మొదటి బహుమతి, సర్టిఫికెట్‌ను మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్, అతిధుల చేతుల మీదగా అందచేశారు. అనంతరం మణుగూరు ఓసీలో ఆక్సిడెంట్ ఫ్రీ ఉద్యోగిగా పువ్వడా రాజేశ్వర్ రావుకి బహుమతి అందచేశారు. మరియు రక్షణ చర్యలు పాటించటంలో ముందు వుండే కిషన్ రాం(ఎన్విరాన్మెంట్ ఆఫీసర్), కె.ఉపేందర్ (సూపర్ వైసర్), స్వరూప (మహిళా మాజ్దూర్)కు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఎన్.వెంకటేశ్వర రావు, జీఎం (ఎడ్యుకేషన్)(కన్వీనర్), రాజమల్లు, డిజీఎమ్ (ఎస్టీపీపీ), బి.శంకర్ రావు (డీజీఎం (ఈ అండ్ ఎం) బాలాజీ నాయుడు, డీజీఎం(సర్వే), టి.పోషమల్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీటీపీఎస్ రోడ్డుకు మరమ్మతులు చేయండి

నవతెలంగాణ-మణుగూరు



మణుగూరు సీఎస్‌పీ నుండి బీటీపీఎస్ వరకు రోడ్డు మరమ్మతులు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సీఎస్‌పీ దగ్గర నుండి బీటీపీఎస్ వరకు ఉన్న ప్రధానరహదారి (ఏటూర్ నాగారం) పూర్తిగా గుంటలు రహదారి ధ్వంసం అయిందని అన్నారు. బొగ్గు, ఇసుక లారీలు రహదారిపై ప్రధానంగా తిరగటం వలన పూర్తిగా ధ్వంసమైందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఏమీ చేయలేకపోయారని, మాటలు చూస్తే బారెడు చాతలు మట్టుకు చారడన్నట్టుగా రహదారిని పట్టించుకున్న పాపాన లేదన్నారు. ఆ రహదారిపై ఎన్నో రోడ్డు ప్రమాదాలు, ఎంతోమందికి గాయాలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రహదారి మరమ్మతులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని తెలియపరిచారు.

మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక వితరణ

నవతెలంగాణ-మణుగూరు



మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక వితరణ నిర్వహించారు. శనివారం సేవా కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని కూనవరం గ్రామానికి చెందిన చెరుకు సత్యనారాయణ (65) ఆరోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుటుంబానికి రూ.3 వేలు దహన సంస్కరానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ రంగా శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పాయం జగన్ మోహన్, రామారావు, కూనవరం ఎంపీటీసీ గుడిపూడి కోటేశ్వరరావు, సర్పంచ్ ఏనుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పై రెండు దళిత కులాల మధ్య పట్టు

- మాలలు ఆక్రమించారని మాదిగలు ఫిర్యాదు

నవతెలంగాణ-అశ్వారావుపేట

నివాస, సాగు స్థలాలు ఆక్రమించడం సర్వసాధారణం. కానీ మనిషికి స్వార్థం అధికం అయి శ్మశాన స్థలం ఆక్రమించుకున్నాడు అంటే మానవీయత ఏ స్థాయిలో ఉందో ఒక్కసారి ఊహించండి. మండలంలోని నారాయణ పురంలో మౌజా నెంబర్ 516లో 6 ఎకరాలు స్థలంలో ఆ గ్రామంలోని మాల-మాదిగ దళితులు ఉమ్మడిగా శ్మశానంగా వాడు కుంటున్నారు. అయితే శనివారం మాల కులస్తులు కొందరు 5 ఎకరాలకు చుట్టు లోతైన గాడి కొట్టారు. ఈ విషయం తెలుసుకున్న మాదిగలు అడ్డు చెప్పారు. ఈ రెండు కులాలు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మాకు న్యాయం చేయాలని మాదిగలు తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్‌కు ఫిర్యాదు చేసారు.

చందాలు-దందాలు లేకుండా పాలన సాగిస్తాం

- క్లీన్ కొత్తగూడెంకు అందరూ సహకరించండి
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గంలో వ్యాపార వర్గాల వారిని చందాలు, దందాల పేరుతో సాగిస్తున్న అరాచకాలను ఇకపై కొనసాగనివ్వమని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా శనవారం ఆయన పెద్ద బజార్, చిన్న బజార్ ప్రాంతాలలో వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రాజకీయ పార్టీ నాయకుల చందాలు, దందాలు ఎక్కువయ్యాయని పలువురు వ్యాపారస్తులు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. బీఎస్పి పార్టీ గెలిస్తే ఇలాంటి వాటన్నింటికీ చరమగీతం పాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, ఏడెల్లి మర్తమ్మ, వసుంధర, సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉన్నతాధికారులను కలిసిన ప్రెస్ క్లబ్ ఆఫ్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి నూతన కార్యవర్గం భద్రాచలం పట్టణంలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, భద్రాచల పట్టణ సీఐ నాగరాజ్ రెడ్డి, పట్టణ పంచాయతీ ఈవో చెరుకుమిల్లి శ్రీనివాసరావును శనివారం కలవగా వారు నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాద్రి అధ్యక్షులు రేపాక రామారావు, ప్రధాన కార్యదర్శి గుమ్ములూరి శ్రీనివాసరావు, కోశాధికారి బండారు శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు రంజిత్, ఆనంద్, అనిల్, జి.లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చంద్రుగొండ

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకత్వం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారం గోవింద్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సారేపల్లి శేఖర్, తుమ్మలపల్లి సురేష్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, గోజానాయక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ జి.బాబు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం భవన నిర్మాణానికి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వడ్డెర సంఘం భవనానికి నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పతల ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం అయ్యన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉప్పతల ఏడుకొండలు పాల్గొని త్వరలో నిర్మించబోనున్న వడ్డెర సంఘం భవనానికి సంబంధించిన నూతన కమిటీని ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

పాలస్తీనీయన్‌ల అణచివేతను ఖండించాలి

నవతెలంగాణ-అశ్వారావుపేట

గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం పేరుతో పాలస్తీనీయన్ అణిచి వేతను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో సీఐటీయు మండల విస్తృత సమావేశం నాగ దుర్గ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్యలత, దేవి, విజయ కుమారి, కనకమ్మ, పుష్ప, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆనవాయితీ కొనసాగుతుందా..?

- పినపాకలో రెండోసారి గద్దెనెక్కిన నాయకుడే ఇప్పటివరకు లేడు
- నియోజకవర్గం ఏర్పడిన నుండి ఐదేళ్లే అవకాశం
- రేగా చరిత్రను తిరగరాస్తాడా ?
- పాయం పాగా వేస్తాడా?

నవతెలంగాణ-అశ్వాపురం

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా బూర్గంపాడు నుండి పినపాకకు తరలిన నియోజకవర్గం 20 ఏళ్ల కాలంలో పినపాక ప్రజలు ఏ నాయకుడికైనా ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటే అవకాశం కల్పించారు. బూర్గంపాడు నియోజకవర్గంగా ఉన్న కాలంలో మాత్రమే నాటి కమ్యూనిస్టు పార్టీ నుంచి సారథ్యం వహించిన కుంజా బిక్షం వెంట వెంటనే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్రను ఇప్పటివరకు ఎవరు తిరగ రాయలేదు. అయితే రానున్న ఎన్నికలలో ఓటర్లు ఆ ఆనవాయితీని కొనసాగిస్తారా... చరిత్రను తిరగరాస్తారా అనే సందిగ్ధంలో ఉన్నాయి ప్రధాన రాజకీయ పార్టీలు. ప్రస్తుత రాజకీయాలు రసవత్తరంగా మారడంతో మరో మారు పినపాక గడ్డపై బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రేగా కాంతారావు మరోసారి గెలిచి నాటి కుంజా బిక్షం చరిత్రను సమం చేసేందుకు విశిష్టమైన కృషి చేస్తున్నాడు. ఓ పక్కన ప్రతిపక్ష పార్టీలు మాత్రం బీఆర్ఎస్ పార్టీని ఎలాగైనా సరే అడ్డుకోవాలననే ఉద్దేశంతో ఆలోచనలకు పదును పెడుతున్నారు. నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్టు ఎవరికీ ప్రకటించకపోవడంతో స్తబ్దతగా ఉన్న రాజకీయాలు పాయానికి టిక్కెట్ కేటాయించడంతో పార్టీ శ్రేణుల్లో కాస్త ఉత్సాహం పెరిగినట్లు కనిపిస్తోంది. దీంతో పినపాక నియోజకవర్గం లోని రాజకీయాలు రసవత్తరంగా మారా యి. నువ్వా నేనా అన్నట్లుగా ప్రచా రంలో దూసు కుపోతున్నారు అ భ్యర్థులు. అభివృద్ధి మంత్రంతో అధికార పార్టీ ముందుకు సాగుతుండగా హస్తవాసిపై నమ్మకంతో ప్రజలలో చైతన్యం నింపేందుకు ముందుకు సాగుతున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఓటరు చైతన్యుడే... ఆనవాయితీని మారుస్తారా ?

పినపాక నియోజకవర్గంలోని ఓటర్లు పూర్తిగా చైతన్యవంతులే. ప్రధానంగా ఈ నియోజకవర్గంలో పరిశ్రమలు అధికంగా ఉండడంతో ఉద్యోగ, విద్యావంతులే అధిక ఓటర్లు కావడంతో చైతన్యవంతంతో వారి ఓటు హక్కును



వినియోగించుకుంటారు. పినపాక నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఏ ఒక్క పార్టీకి గాని, ఏ ఒక్క నాయకుడికి ఎమ్మెల్యేగా రెండోసారి గెలిపించేందుకు ప్రయత్నాలు చేయలేదు ఇక్కడి ఓటర్లు. అయితే ప్రస్తుత తరుణంలో బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి దూసుకెళ్లేందుకు రేగా ప్రయత్నిస్తుండగా, ఎలాగైనా సరే ఈసారి ప్రజా అండదండలతో గెలిచి పినపాకపై పట్టు సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు. అయితే పినపాక ఓటరు చైతన్యవంతంతో ఆనవాయితీని కొనసాగిస్తారా...?లేక మరో మారు రేగాను గెలిపించి చరిత్రను తిరగరాస్తారో వేచి చూడాలి.

ఆయిల్ పామ్ తోటలలో నల్ల కొమ్ము పురుగు నివారణ చర్యలు

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

నవతెలంగాణ-పాల్వంచ

ఆయిల్ పామ్ తోటలలో నల్ల కొమ్ము పురుగు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న రైతులకు సూచించారు. శనివారం సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపూరెడ్డిపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో సాగులో వున్న ఆయిల్ పామ్ తోటలు, డ్రాగన్ ఫ్రూట్, మామిడి, జామ, బొప్పాయి, అరటి, కూరగాయల పంటలను సందర్శించిన అనంతరం రైతులకు పలు సూచనలు సాంకేతిక



సలహాలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ నల్ల కొమ్ము పురుగు ఆయిల్ పామ్, కొబ్బరి తోటలలో లేత ఆకులను ఆశించి తీవ్రంగా నష్ట పరుస్తుంది. నల్ల కొమ్ము పురుగు నుండి ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకోవాలి. 20 గ్రాముల ఫోరేట్ గుళికలను మొవ్వలో పెట్టాలి. లింగాకర్షక బుట్టలు వాడాలి. జీవ నియంత్రణ పద్ధతులు పాటించి నివారించుకోవాలి.

బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలి : సీపీఐ

నవతెలంగాణ-జూలూరుపాడు

అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో నిర్వహించే పార్టీ వైరా నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని, పార్టీ, ప్రజా సంఘాల బాధ్యులు సభ్యులు, సానుభూతిపరులు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశానికి కామ్రేడ్ భాగం హేమంతరావు, జాతీయ సమితిసభ్యులు కామ్రేడ్ పోటు ప్రసాద్, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

పర్ణశాల ఆలయం మూసివేత

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచల రామాలయానికి అనుబంధ ఆలయమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ తలుపులను శనివారం సాయంత్రం 4.30 గంటలకు ఆలయ సిబ్బంది మూసివేశారు. చంద్రగ్రహణం కావడంతో తలుపులు మూసివేసి దర్శనాలను సైతం నిలిపివేశారు. నేడు ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి గోదావరి నదీ జలాలతో శుద్ధి చేసి సంప్రోక్షణ అనంతరం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8:30 గంటల నుండి యధావిధిగా భక్తులకు దర్శనం కోసం అనుమతించడం జరుగుతుందని పర్ణశాల ఆలయ ఇంచార్జ్ ప్రసాద్ తెలిపారు.

ప్రతి ఆదివారం మేడారానికి బస్సు

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు పరిసర ప్రాంత సమ్మక్క సారక్క భక్తులకు శుభవార్త. ఇల్లందు డిపో నుండి మేడారంకు బస్సు ప్రారంభిస్తున్నట్లు డిఎం తెలిపారు. ఈ సర్వీసు ఉదయం 5:30 గంటలకు ఇల్లందు బస్టాండ్ నుండి బయలుదేరి కాచనపల్లి, గుండాల, పస్రా మీదుగా మేడారం ఉదయం 09:30 గంటలకు చేరుకుంటుంది. మరల సాయంత్రం 04 తిరుగు ప్రయాణమై ఇల్లందుకు రాత్రి 08:00 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణ చార్జీలు పెద్దలకు రూ.160, పిల్లలకు రూ.90 అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

అమరవీరుల వర్ధంతి సభలు జరపండి

నవతెలంగాణ-టేకులపల్లి

భూమికోసం భుక్తి కోసం భారత దేశ ప్రజల విముక్తి కోసం విప్లవోద్యమంలో మృతి చెందిన అమరవీరులను, వారి త్యాగాలను స్మరించుకుంటూ నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు జిల్లా సహాయ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు దూబాకుల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, గుగులోతు రామచందర్, ఎట్టి నరసింహారావు, ఐఎఫ్టియు నాయకులు ఆర్.కోటిలింగం, సిరికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మారుముల ప్రాంతంలో మెచ్చా ప్రచారం

నవతెలంగాణ-దమ్మపేట



మండలంలోని పుసుకుంట పంచాయతీలో అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను అలాగే పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రతి ఒకరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. అలాగే సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే తమ గ్రామానికి అభివృద్ధి జరిగిందని, తప్పకుండా రానున్న ఎన్నికలో ఎది ఏమైనా ఓటు మాత్రం కారు గుర్తుకే వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, ఎంపీటీసీ సోడెం మహాలక్ష్మి, గంగరాజు, సర్పంచ్, బోలికొండ ప్రభాకర్, రాయల నాగేశ్వరరావు, దొడ్డ నాగేశ్వరరావు, బాల శ్రీను, యువ నాయకులు, తదితరులు ఉన్నారు.



పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలి

సీఐటీయూ సంఘీభావం మానవహారం

నవతెలంగాణ పాల్వంచ

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుల్లో భాగంగా పాలస్తీనాకు సంఘీభావంగా మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి, వృత్తిదారుల జిల్లా కార్యదర్శి సిహెచ్ ముసలయ్యలు మాట్లాడుతూ పాలస్తీనా ఆక్రమితులైన ఇజ్రాయెల్ లు పాలస్తీనా ప్రజలపై అమానుషంగా దాడి చేస్తున్నారు, జనావాసాలు, హాస్పిటళ్లు, స్కూళ్ళు మీద బాంబుల వర్షం కురిపిస్తూ వేలాది ప్రాణాలు బలిగొంటున్నారని అన్నారు. దాడులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, నాయకులు పొదిలి తులసిరామ్, ఈరల్లా గట్టయ్య, రహమాన్, సోమలింగం ఆవాజ్ జిల్లా అధ్యక్షులు రహీం పాల్గొన్నారు.

ఇల్లందు : అక్టోబరు 7 నుండి పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూ మారణ కాండలో సృష్టిస్తున్నది. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది నిరాశ్రయులయ్యారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. రాష్ట్ర వ్యాప్తింగా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇల్లందులో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం వెంకటమ్మ ఫాతిమా, అరుణ, పద్మ, వనజ, అలివేలు మంగ, శకుంతల, శోభ, కుమారి, మౌనిక, శ్రీలత, లక్ష్మీనర్సు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి పుట్టిన రోజు వేడుకలు

హాజరైన జారే ఆదినారాయణ

నవతెలంగాణ-అశ్వారావుపేట

టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ పూర్వ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడి జన్మదిన వేడుకలు శనివారం అశ్వారావుపేట పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు,అభిమానులకు పంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు అట్టం రమ్య, కునుసోతు లింగయ్య, ఉప సర్పంచ్ రేమళ్ల కేధార్ నాథ్ పాల్గొన్నారు.

గైడెన్స్ లేకుండా బ్రేక్ ఫాస్ట్ పెట్టము

డిఈఓకు మెమోరం అందజేత

నవతెలంగాణ-పాల్వంచ

సరైన గైడెన్స్ జీవో కాపీ లేకుండా బ్రేక్ ఫాస్ట్ పెట్టలేమని అధికారులు ఎంఈఓలు హెచ్ఎంలు మధ్యాహ్న భోజన కార్మికులను ఒత్తిడి చేయవద్దని సిఐటియు తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి ఎస్‌డి సుల్తానా అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఈవోకు మెమోరండం అందజేశారు. దీంతో స్పందించిన అధికారులు మధ్యాహ్న భోజన కార్మికులను ఎవరిని ఒత్తిడి చేయమని వాళ్ళు ఇష్టముంటే బ్రేక్ ఫాస్ట్ పెట్టమని లేకపోతే లేదని మా దగ్గర కూడా ఎటువంటి గైడెన్స్ జీవో కాపీలు లేవని కమిషనర్ ఆఫీస్ నుండి పెట్టాలని వచ్చింది, కాబట్టి మేము పెట్టమని చెప్తున్నాము. ఇష్టముంటే బ్రేక్ ఫాస్ట్ పెట్టండి లేకపోతే లేదు ఎవరిని ఒత్తిడి చేయమని చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి ఎస్‌డి సుల్తానా మాట్లాడుతూ మీరు బ్రేక్ ఫాస్ట్‌కు సంబంధించిన బిల్లులు చెల్లిస్తానని రాతపూర్వకంగా రాసి ఇస్తే మేము బ్రేక్ ఫాస్ట్ పెట్టడానికి సిద్ధం రాతపూర్వకంగా రాసి ఇవ్వకుండా సరైన గైడెన్స్ జీవో కాపీ లేకుండా వండి పెట్టలేమని అన్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన కార్మికులు నెలల తరబడి బిల్లులు రాక సంవత్సరాల తరబడి జీవితాలు రాక అనేక కష్ట నష్టాలకు ఓర్చి అధిక వడ్డీలకు తెచ్చి మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భోజనం కార్మికుల జిల్లా కోశాధికారి రామలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సమ్మ, క్రాంతి సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ

నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి ఇల్లందు ఏరియాలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను శనివారం ఏరియా హాస్పిటల్ నందు ప్రారంభించినారు. ఈ సందర్భంగా కన్వీనర్ కే.వెంకటేశ్వరరావు, జి.యం(క్వాలిటీ) రామగుండం రీజియన్, ఏరియా జి.యం జాన్ ఆనంద్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు, ఏరియా అధికారులు, ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి హాస్పిటల్‌లో బెడ్స్, రక్త పరీక్ష, ఎక్స్- రే గదులు, పి.యం.ఇ రికార్డ్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ఇతర కమిటీ సభ్యులు పి.రమేష్ బాబు(డివై.సియంఓ), పి.హరిశంకర్, డి.జి.యం(ఐ.టి), డాక్టర్ పి.శేషగిరిరావు మెడికల్ సుపరిడెంట్, ఏరియా (డివై.సియంఓ) యస్.మల్లా రెడ్డి, విజయ రాజు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

హాజరైన డీఎస్పీ, నోడల్ అధికారి వెంకటేష్

నవతెలంగాణ-అశ్వారావుపేట

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం అశ్వారావుపేటలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, శ్రీ పొట్టిశ్రీరాములు, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా మూడు రహదార్ల ప్రధాన కూడలి వరకు సీఆర్పీఎఫ్, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ, ఎన్నికల నోడల్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో నిర్వహించే బందోబస్తులో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అన్నీ జాగ్రత్తలు తీసుంటున్నామని అన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాపై చెక్ పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్, నియోజకవర్గంలోని ఎస్సైలు పి.శ్రీకాంత్, శివరామకృష్ణ, సాయి కిషోర్రెడ్డి, రవి కుమార్, సందీప్ కుమార్, షాహీనా పాల్గొన్నారు.

30న ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-పాల్వంచ

30వ తేదీ సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక అల తెలిపారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వాములైనందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తునట్లు ఆమె తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందచేసేందుకు కలెక్టరేట్ కు రావొద్దని ఆమె పేర్కొన్నారు.



నేడు వైఎస్ఆర్‌టీపీ పాలేరు నియోజకవర్గ సమావేశం

హాజరుకానున్న వైఎస్ విజయమ్మ

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

వైఎస్ఆర్‌టీపీ పాలేరు నియోజకవర్గ స్థాయి నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో ఆదివారం ఉదయం 10.30 గంటలకు మండలంలోని సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించనున్నట్లు వైయస్సార్ టీపీ జిల్లా నాయకుడు, షర్మిలరెడ్డి వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్ రెడ్డి తెలిపారు. సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడారు.ఈ సమావేశానికి వైయస్సార్ టీపీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ హాజరుకానున్నారని వివరించారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అధికారం మనదే... అధైర్య పడకండి

- ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-వేంసూరు

కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అధికారం మనదే అని, రానున్న రోజుల్లో మంచి జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చారు. శనివారం సాయంత్రం మర్లపాడులో గొర్ల రామ్మోహన్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధుతో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని, ఎన్నికలలో తను గెలుపు ఖాయమని సర్వేలు కూడా అనుకూలంగానే వచ్చాయని అన్నారు. కార్యకర్తలు ఈ 30 రోజులు సైనికుల్లా పనిచేస్తే రానున్న రోజుల్లో అంతా మంచి జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మందపాటి మహేశ్వర్‌రెడ్డి, నాని దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, మారోజు సురేష్, కంటే వెంకటేశ్వరరావు, మిర్యాల ప్రసాద్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయండి

తల్లాడ : మల్లవరం గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నవంబర్1న కల్లూరు పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, మండలం నుంచి భారీగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాస్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, జడ్పీటీసీ సభ్యురాలు దిరిశాల ప్రమీల, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు, రైతుబంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవరా వెంకటలాల్, తల్లాడ పట్టణ అధ్యక్షులు జివిఆర్ పాల్గొన్నారు.



గోవిందాపురం(ఎల్) సంఘటనపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ - ఎర్రుపాలెం

బోనకల్ మండలం గోవిందాపురం (ఎల్) గ్రామంలో సీపీఐ(ఎం) కార్యకర్తపై జరిగిన హత్యా సంఘటన బాధాకరమని అటువంటి సంఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన మామునూరు గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 3 రోజుల క్రితం గోవిందాపురంలో సిపిఎం కార్యకర్త అయిన ఎర్రబోయిన నాగేశ్వరరావుపై దాడి చేయడం హేయనీయమైనదని మండల కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. ఈ సంఘటనకు పాల్పడినటువంటి వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని మరొకసారి ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న అంతర్గత సమస్యలను పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు ఆపాదించడం సరికాదని మండల కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహారావు, అనుమోలు కృష్ణారావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, షేక్ జానీ భాష, సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ పాల్గొన్నారు.

కందాళ నాకు పోటీనే కాదు...

- నా పోరాటం కేసీఆర్ పైనే...
- కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే నా లక్ష్యం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తిరుమలాయపాలెం

పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి నాకు పోటీ కాదని.. నేను పోరాడేది కేసీఆర్‌ని గద్దెదించేందుకే అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటనలో భాగంగా తన అభిమానులు శనివారం శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బీరోలు, పైనంపల్లి గ్రామాల్లో, కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి, లోక్యతండా, చేగమ్మ గ్రామాల్లో నాయకులతో పాటు పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న తెలంగాణలో జరిగే కురుక్షేత్రంలో కేసీఆర్ రాక్షస పాలనకు ఆఖరి రోజు అవుతుందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ మాయమాటలతో మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు. కానీ ప్రజలు ఎంతో చైతన్యవంతంతో ఆలోచిస్తూ ఈసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంచుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 3న ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తాయని, కేసీఆర్‌ను ఫామ్ హౌస్‌కి అంకితం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్‌రెడ్డి, జయసింహారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, కొప్పుల అశోక్, మోహన్‌రెడ్డి, నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి, మందడి ఇజ్రాయిల్, ఉన్నం రాజశేఖర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలో పొంగులేటి హర్షరెడ్డి విస్తృత పర్యటన

నేలకొండపల్లి : కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తనయుడు హర్షరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని, పేదల బాధలు తీరే సమయం వస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, కర్రీ నరసయ్య, తాటికొండ కృష్ణయ్య, ఎస్.కె మదార్, జోగుపర్తి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



తుమ్మల ఖబడ్దార్



- కేసీఆర్ మంత్రి పదవి ఇప్పించానని తుమ్మలనడం హాస్యాస్పదం
- టికెట్ ఇచ్చి నిన్ను ఓడించాల్సిన అవసరం ఏముంది?
- తుమ్మల, పొంగులేటిపై కేసీఆర్ వ్యాఖ్యలు అక్షర సత్యం
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థులు, ఎంపీలు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ మంత్రి పదవి ఇప్పించానని తుమ్మల చెప్పడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. 2014లో తన చేతిలో ఓడిపోయాక మంత్రి పదవి ఇచ్చి ఉండకపోతే తుమ్మల రాజకీయాల్లో నుంచి రిటైర్డ్ అయ్యి దశాబ్ద కాలం పూర్తయ్యేదన్నారు. అప్పటి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క సీటు రావడం వల్లనే ఆయన్ను పార్టీలోకి తీసుకొని మంత్రి పదవి ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్దాలు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. ఖమ్మంలోని టిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నేతలు మాట్లాడారు.

ఉద్యమ సమయంలో నువ్వు లేవు కేసీఆర్ ఉద్యమం నడపలేదా? అని ప్రశ్నించారు. పది మంది జడ్పీటీసీలు, 20 మంది సర్పంచ్ లను తీసుకు వచ్చిన నీపైన పార్టీ ఆధారపడిందా? అన్నారు. 2014లో నైనా..2018లోనైనా నీ వల్ల కేసీఆర్ అధికారంలోకి రాలేదని, ఆయన వల్లనే నీకు మంత్రి పదవి వచ్చి అనుభవించావన్నారు. కేసీఆర్ కు మంత్రి పదవి ఇప్పించానని తుమ్మల అనడం హాస్యాస్పదమన్నారు. ఎన్టీఆర్ మీరు చెతితే కేసీఆర్ కు మంత్రి ఇచ్చారనడంలో అర్థమే లేదన్నారు. ఆనాడు మీరేమైన మంత్రా? పార్టీ అధ్యక్షుడా? అని ప్రశ్నించారు. కార్య దక్షత కారణంగానే కేసీఆర్‌కు మంత్రి పదవి ఇచ్చారన్నారు. 2018 ఎన్నికలలో ఇవ్వాళ అవతలి పార్టీలో ఉన్న మీ ఇద్దరు చెప్పినట్లుగానే టిక్కెట్లు ఇస్తే ఆయన్ను ఈయన్ను ఆయన పొడుచుకొని చంపుకుని ఓడించారని కేసీఆర్ ఐదేళ్ల క్రితమే చెప్పారన్నారు. ఈ ఐదేళ్లు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్న మీకు ఇవ్వాళ కేసీఆర్ నియంతలాగా కనిపిస్తున్నాడా? అని తుమ్మల, పొంగులేటిని ఉద్దేశించి మాట్లాడారు. 2018లో తుమ్మలను ఓడించి.. నన్ను గెలిపించి, మంత్రి పదవి ఇవ్వడం కోసం కేటీఆర్ నాడు కాంగ్రెస్ అభ్యర్థి అయిన కందాలకు డబ్బులు పంపించారని అర్థం లేని ఆరోపణ తుమ్మల చేస్తున్నారన్నారు. టికెట్ ఇచ్చి నిన్ను ఓడించాల్సిన అవసరం ఏముందన్నారు. నా బాచేపల్లి మమత మెడికల్ కళాశాలలో కేటీఆర్‌కు వాటా ఉంది కాబట్టే కేటీఆర్ ఇవ్వన్నీ చేశారని అనడంలో ఔచిత్యం లేదన్నారు. ఓ ఎడ్యుకేషన్ సొసైటీలో వాటాలు ఉండవనే అవగాహన కూడా లేకుండా తుమ్మల మాట్లాడుతున్నారన్నారు. ఖబర్దార్ తుమ్మల నీ అహంకారం తగ్గించుకోకపోతే ప్రజలు బుద్ది చెప్పడం ఖాయం తెలంగాణ అన్నవాళ్లను జెల్లో పెట్టించిన చరిత్ర నీది.. మంత్రిగా వందల ఎకరాలు సంపాదించిన నువ్వు నేను భూకబ్జాలు చేశానని మాట్లాడటం సిగ్గు చేటు.. నేను బరాబార్ గా 59 జిఓ ప్రకారం కాలేజీకోసం దారి తీసుకున్నాను అని మంత్రి పువ్వాడ అన్నారు. పొంగులేటి, తుమ్మల ఇద్దరు కూడా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో చేరి పార్టీని నాశనం చేయాలని చూశారని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కెసిఆర్ అన్న మాటలు 100 కు 100 శాతం కరెక్ట్. తెలంగాణ బిల్లు పెటినప్పుడు స్వరాష్ట్రం కోసం మొదటి ఓటు వేసిన వ్యక్తిని తానని ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వం చేసిన అభివద్ధి, నా నిబద్ధత వల్ల ఎంపీగా అఖండ మెజారిటీ సాధించా. అది కూడా నువ్వే గెలిపించినట్లు అంటున్నావు.. ఇంత కంటే సిగ్గు చేటు మరొకటి ఉంటుందా? అంటూ తుమ్మలపై నామ ఫైర్ అయ్యారు. నిన్ను ఓడించింది పొంగులేటి అని నువ్వే స్వయంగా చెప్పి ఇప్పుడు ఇద్దరూ కలిసి చెట్టపట్టలు వేసుకుని తిరుగుతున్నారు.. జనాలు చుసి నవ్వుకుంటున్నారని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వ్యాఖ్యానించారు. వైరా నియోజకవర్గంలో నేను పోటీ చేస్తే పొంగులేటి వేరే వ్యక్తిని నిలిపి నా పరాజయానికి కారకులు అయ్యారు... తుమ్మలను దగ్గరుండి ఓడగొట్టింది కూడా పొంగులేటినే, కానీ ఇవాళ విచిత్రంగా ఇద్దరూ కలవడం ఆశ్చర్యంగా ఉందని బీఆర్ఎస్ వైరా నియోజకవర్గం అభ్యర్థి మదన్ లాల్ ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఅర్ చెప్పిన మాటలు అక్షర సత్యం.. జరిగిందే కదా చెప్పిందని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పువ్వాడ ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని ఖానాపురం హవేలీ 5వ డివిజన్ బాలాజీనగర్ కాలనీ నివాసితుల అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కాలనీ వాసులు మంత్రి పువ్వాడకు ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు మద్ద తెలిపిన కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, డివిజన్ కార్యదర్శి వలి, 5వ డివిజన్ బాధ్యులు కోలేటి రాధాకృష్ణ, తొట్టి కొమరయ్య, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పలువురు ప్రముఖులను కలిసిన పువ్వాడ

నగరంలోని 12వ డివిజన్‌లో పలువురు పుర ప్రముఖులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారిలో కనపర్తి సీతయ్య , దేవరం వెంకటరెడ్డి (బోర్ వెల్) , యాచవరపు శ్రీకాంత్ రెడ్డి, కూచిపూడి దేవేంద్ర, నున్నా వెంకటేశ్వరావు, గుంటుపల్లి నర్సయ్య, సామినేని సురేష్, జాలాది వెంకటేశ్వరావు, ఉట్ల మురళి, నల్లూరి రామారావు, కొనకంచి రాంచందర్ నివాసాలకి వెళ్లి వారి కలిసి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఈసందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడారు.రానున్న ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు తెలిపి బిఆర్ఎస్ పార్టీకి తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి సతీమణి ఇంటింట ప్రచారం

ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా నగరంలోని 56 డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ అధ్వర్యంలో మంత్రి సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సుడా డైరెక్టర్, నగర మహిళా కమిటీ ఇన్చార్జి కొల్లు పద్మ, నగర బిఆర్ఎస్ పార్టి ప్రచార కార్యదర్శి షేక్ షకీన తదితరులు పాల్గొన్నారు.

రస్తోగి నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

నగరంలోని 6వ డివిజన్ రస్తోగి నగర్‌లో కార్పొరేటర్ నాగండ్ల కోటి అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మన ప్రాంతాల అభివృద్ధి మన బిఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమన్నారు. సమావేశంలో మాధవరావు, జనకిరామయ్య, నామా వెంకన్న, ఎలవెల్లి వెంకటరావు, వడ్డె రమేష్, చాగంటి రమేష్, రత్నకుమారి, కమలమ్మ, పుష్ప, సులోచన, రాము, కేసమ్మ, లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

ఖమ్మం నగరం మమత రోడ్‌లోని హార్వెస్ట్ పాఠశాలల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత రవిమారుత్, పార్వతిరెడ్డి అధ్వర్యంలో పాఠశాలలోని బోధనా, బోధనేతర సిబ్బందితో మంత్రి పువ్వాడ మాట్లాడి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఆళ్ళపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలలో తడి పొడి చెత్త సేకరణ, పరిసరాలు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక ఎంపీఓ బి.శ్రీనివాసరావు కార్యదర్శులకు సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ ఆదేశాల ప్రకారం ఆళ్లపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. అనంతరం సేకరించిన ప్లాస్టిక్, తడి, పొడి చెత్తల ద్వారా సేంద్రీయ ఎరువు తయారికీ ప్రక్రియ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఈశ్వర్ వెంకటేశ్, ప్రవీణ్ కుమార్, నాగరాజు, రమేష్, జీవన్, రాజా, అన్వేష్, సతీష్, విజయ కుమారి, అనురాధ, త్రివేణి, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రముఖులు

మొండికుంటలో విషాదఛాయలు

నవతెలంగాణ-అశ్వాపురం

ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన శ్రీధర్ రెడ్డి, సంతోష్ రెడ్డి కుటుంబాలను శనివారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి జిల్లా డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత తో పాటు పలువురు ప్రముఖులు మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ఒకేరోజు ఇద్దరు మృతి చెందడంతో మొండికుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో కోడి అమరేందర్, వెన్న అశోక్, దైద నారాయణరెడ్డి జాలే రామకృష్ణారెడ్డి ముత్తినేని వాసు, మద్రి మల్లారెడ్డి, కోమటిరెడ్డి ఉన్నారు.

కల్లూరు వాసికి అరుదైన గౌరవం

నవతెలంగాణ-కల్లూరు

కల్లూరు మండలం అంబేద్కర్ నగర్‌కు చెందిన ఉప్పన రామకృష్ణకు అంతర్జాతీయ సదస్సు థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో నవంబర్ మూడో తారీకు నిర్వహించే సదస్సులో పాల్గొనే అరుదైన గౌరవం దక్కింది. కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామకృష్ణ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

ముస్లింల ధార్మిక కమిటీ సమావేశం

నవతెలంగాణ-మధిర

మధిర మార్కెట్ యార్డ్‌లో గాలిబ్ అధ్యక్షతన మహమ్మద్, గౌసుద్దీన్ కరీంల ఆధ్వర్యంలో రాయపట్నం రోడ్‌లో శనివారం ఇస్తేమా గురించి ముస్లిం సోదరులు సమావేశం గురించి మస్జీద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ముస్లిం సమాజంలో ముస్లింల ఐక్యత, వారి వెనకబాటుతనాన్ని నిర్మూలించడానికి సమగ్ర ఆలోచన చేయటానికి తదితర సమస్యలను పరిష్కరించి మార్పు తేవడానికి ముస్లింల ఐక్యత సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని గ్రామాల కమిటీలు ఏర్పాటు చేసి ముస్లిం సోదరులను చైతన్య పరచాలని, అందుకే ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌కే. మౌలానా, షేక్ ముజాహిద్, ఎస్‌కే. హుస్సేన్, ఎస్‌కే. మాజీద్, ఎస్కే .హైదర్, ఎస్డి కరీం, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయ బద్ధంగా శబరి స్మృతి యాత్ర

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో శనివారం నిర్వహించిన శబరి స్మృతి యాత్ర విశేషంగా ఆకట్టుకుంది. గిరిజన సంప్రదాయం ప్రకారం ఈ వేడుక జరిపారు. తొలుత అర్చక స్వాములు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులు తీసుకొచ్చిన ఫల, పుష్పాలతో శ్రీ స్వామివారికి అర్చనలు భావించారు. అనంతరం శబరి చిత్రపటంతో ఆలయ గిరిప్రదక్షిణ జరిపారు. ఈ సందర్భంగా రామాలయం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వేడుకకు హాజరైన గిరిజనులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, గిరిజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల్లను పరామర్శించిన తుమ్మల

ఖమ్మం : ఖమ్మం జిల్లా రైతు బంధు సమన్వయ కమిటీ కన్వీనర్, సీనియర్ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరావు అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్న విషయాన్ని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తెలుసుకుని హాస్పటల్‌కు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు జావిద్, కమర్తపు మురళి , చావా నారాయణరావు, భాస్కర్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 58వ డివిజన్ రాపర్తినగర్ బిసి కాలనీలో సోనీరెడ్డి ఉపేందర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, శెట్టి రంగారావు, రవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సాదు రమేష్ రెడ్డి, చావా నారాయణరావు, పోట్ల వీరేంద్ర, జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పిండిపోలు రామ్మూర్తిని కలిసిన తుమ్మల : ఖమ్మంలోని 56 డివిజన్ సాయిబాబా గుడి ప్రాంతంలో నివాసముంటున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు పిండిపోలు రామ్మూర్తి ఇంటికి మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సాదు రమేష్‌రెడ్డి, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, జంగం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కట్టా గౌరీశంకర్‌కు నివాళి

తల్లాడ : మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కట్టా రామకృష్ణ తండ్రి కట్ట గౌరి శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పెద్దకర్మ శనివారం రంగాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య, తాతా మధు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఐలూరి కోటారెడ్డి, అంబేద్కర్ తదితరులు హాజరయ్యారు. గౌరీశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అజయ్ గెలుపు కోరుతూ 'మడూరి' ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మడూరి ప్రసాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పువ్వాడ అజయ్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ అంతటా వాల్ పోస్టర్స్, ఇంటి ఇంటికి డోర్ స్టిక్కర్లు అంటించి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కై ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాపోలు విజయలక్ష్మి, సయ్యాద్ సాజిద్, రామారావు, పండిత్, వాణి, సరిత, గౌరీ లక్ష్మి, రచ్చ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కొమరం భీమ్ వర్ధంతి

నవతెలంగాణ-మణుగూరు

మహనీయులు కొమరం భీమ్ 83వ వర్ధంతి మండలంలో విప్పల సింగారం, హనుమాన్ టెంపుల్ చౌరస్తాలోని భీం విగ్రహానికి నాయకులు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు వజ్జ శ్యామ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు, నియోజకవర్గం ఇంచార్జ్ బూరుగ కరుణాకర్, ఉపాధ్యక్షులు పెరుమళ్ళ మోహన్, క్రిస్టియన్ మైనార్టీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు విలియం చల్స్, మని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమరం భీం

టీఏజీఎస్ జిల్లా నాయకులు మరణం చంద్రయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

నైజాం సర్కార్‌ను గడగడలాడించి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోదుడు కొమరం భీం అని టీఏజీఎస్ జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య అన్నారు. కొమరం భీం 83వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం సుబ్బారావు పేట గ్రామంలో నా కొమరం భీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో గిరిజన సంఘం జిల్లా నాయకులు మర్మం చంద్రయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుర్సం రామ్ శెట్టి, వెంకటేష్, వీర్రాజు, సుబ్బారావు తది పాల్గొన్నారు.

అమృత కలశ యాత్ర

నవతెలంగాణ-ముదిగొండ

నెహ్రూ యువ కేంద్రం (ఖమ్మం), ప్రజ్వల యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ దగ్గర నుండి ముదిగొండ ప్రధాన సెంటర్ వరకు మేరీ మట్టి, మేరా దేశ్ యాత్రలో భాగంగా ముదిగొండలో శనివారం అమృత కలశ బ్లాక్ లెవెల్ ర్యాలీ యాత్ర జాతీయ జెండాలతో, కోలాటం డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విడివి అశోక్‌కుమార్, ఎంపీఓ పీ. సూర్యనారాయణ, ఏపీఎం గంగుల చిన్న వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎం శాంతి, పంచాయతి సెక్రటరీలు, ప్రజ్వల యువజన సంఘం వాలంటీర్స్ పాల్గొన్నారు.

రామాలయం తలుపులు మూసివేత

నవతెలంగాణ-భద్రాచలం

పాక్షిక చంద్రగ్రహనాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం భద్రాచలం రామాలయం తలుపులను మూసివేశారు. గ్రహణం వీడిన అనంతరం సంప్రోక్షణ జరిపి ఆలయ తలుపులు తెరిచి స్వామివారి దర్శన అవకాశం కల్పించడం జరుగుతుందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

సీపీఐ(ఎం) నాయకులు శౌరికి నివాళి

నవతెలంగాణ-కల్లూరు

మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మర్శకట్ల పెద్ద శౌరి ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, ముదిగొండ అంజయ్య తదితరులు శౌరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శౌరి జ్ఞాపకాలను స్మరించుకుంటూ సిపిఎం పార్టీకి ఎన్నో సేవలు చేశారని వారి సేవలను నేతలు కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎలక్ట్రీషన్ అధ్యక్షులు జూపూడి జయరాజు, వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి మోదుగు వెంకయ్య, తాళ్లూరు వెంకటాపురం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సొంబత్తిని కృష్ణ, మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారి మర్శకట్ల డేవిడ్(శౌరి పెద్ద కుమారుడు) , సిపిఎం నాయకులు పారా ప్రకాశం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డెంగ్యూతో యువకుడు మృతి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్‌కు చెందిన మాదారపు సైదులు పెద్ద కుమారుడు జనరల్ మెడిసిన్ (ఎండి)సెకండియర్ చదువుతున్న మాదారపు గోపి(27) డెంగ్యూ జ్వరంతో శనివారం మృతి చెందాడు. మూడు రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. చేతికొచ్చిన కుమారుడిని కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గోపి భౌతికకాయాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు సురేష్, కమలాకర్, చిన్న వెంకటరెడ్డి, సురేందర్, రాము పాల్గొన్నారు.